వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 22, ఫిబ్రవరి 2024 16 పేజీలు




## మేడారం అభివృద్ధికి.... 100 ఎకరాలు

16 పేజీలో

**100 సంవత్సరాల చరిత్రకు శిలాశాసనం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. సీతక్క**



**ములుగు, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు మేడారంలో 100 ఎకరాలు స్థలం సేకరించ నున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. రెండేళ్లకో సారి గిరిజన సాంప్ర



వివరాలు 2లో..

సమ్మక్క దేవత రాకకోసం ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

# మేడారంలో మెరిసిన... పున్నమి వెన్నెల

- మేడారానికి పోటెత్తిన భక్తులు
- రాత్రి గద్దెలపైకి చేరిన సారలమ్మ
- పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న జంపన్నవాగులో శివమెత్తిన శివసత్తులు
- నిలువెత్తు బంగారాలతో బారులు తీరిన భక్తులు

**మేడారం, ప్రభాతవార్త :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారానికి భక్త జనం పోటెత్తారు. వనమంతా భక్తజనం కోలాహలంతో కిక్కిరిసింది. వన దేవతలకు స్వాగతం పలికేందుకు లక్షలాది మంది జనం మేడారానికి తరలివచ్చారు. రాత్రి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గద్దెలపైకి చేరారు. నేడు చిలకలగుట్ట నుంచి ఆదిపరాశక్తి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ క్రమంలో నిలువెత్తు బంగారాలతో మొక్కులు చెల్లించేందుకు భక్తులు బారులుదీరారు. జంపన్న వాగులో భక్త జనం పుణ్యస్నానాలు ఆచరించారు. ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనం వచ్చింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాస్తుంది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా



వివరాలు 16లో..

# జనారణ్యంగా మారిన... కీకారణ్యం

- -గద్దెలపై కొలువుదీరిన వీర వనితలు
- -నిన్న సారలక్క, పగిడిద్దరాజు, గోవిందరాజు వనం నుండి గద్దెలకు
- -జంపన్నవాగులో శివమెత్తిన శివసత్తులు
- -రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని వసతులు కల్పించాం
- -మేడారం పండుగను జాతీయ పండుగగా గుర్తించాలి
- -మంత్రులు సీతక్క, సురేఖ

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో కీకారణ్యం జనారణ్యంగా మారింది. ఎక్కడ చూసినా జనజాతరే, వనమంతా భక్తుల కోలాహలంతో కిక్కిరిసింది. నిన్న వనం నుండి సారలక్క, పగిడిద్దరాజు, గోవిందరాజులను గిరిజన సాంప్రదాయాలతో పూజారులు పోలీసుల వందన సమర్పణలతో గద్దెకు తీసుకొచ్చారు. నిన్న కన్నెపల్లి నుండి సారలక్క మేడారం గద్దెపై కొలువు దీరగా నేడు మరో వీరవనిత

## పేదల అభివృద్ధే... ప్రభుత్వ ధ్యేయం

2లో..



మంత్రి కొండా సురేఖ

**వరంగల్ , ప్రభాతవార్త :** అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం

## యాసంగి లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :** 2022-23యాసంగి(రబీ) లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు....

16 పేజీలో

# మేడారంలో మెరిసిన పున్నమి వెన్నెల

**మొదటి పేజి తరువాయి :**

ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనం వచ్చింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాస్తుంది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు. ఊరిలోని సమ్మక్క ఆలయంలో పూజారులు చల్లని తీర్థప్రసాదాలు ఇచ్చి నూతన బట్టలను పెట్టారు. ఎదుర్కోలు చేసి విశ్రాంతి



గదిలో ఉంచారు.

**-కోట్లాదిమంది భక్తుల వీక్షణం**

సమ్మక్క బిడ్డ అయిన సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళతాళాలతో హైమస్ లైట్ల వెలుతురులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమస్‌లైట్లతో వెలుగుతుండగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవుతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా చీరసారెలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు.

**-నక్షత్రవలయంగా మారిన మేడారం**

మేడారం అంతా మువ్వన్నెల జెండా వలనే హైమస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం



అంతా హైమస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్ట వేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు.

**-మేడారానికి చేరిన ముగ్గురు దేవతలు**

ముగ్గురు దేవతల కోసం లక్షలాది మంది భక్తులు ఎదురుచూడసాగారు. కన్నెపెల్లి నుండి రాత్రి 8 గంటలకు డోలు వాయిద్యాలు, పోలీసు బందోబస్తుతో చేరుకున్నారు. ఊరిలోని గుడికి చేరుకుని పూజలు చేశారు. 8.30 గంటలకు జంపన్నవాగు దాటగా 9 గంటలకు గద్దెపైకి చేరుకుంది. ఇలా దేవత ఆగమనం ఆలస్యం కావడం పూజార్ల నిర్లక్ష్యమో.. పోలీసుల నిర్లక్ష్యమో కానీ తెలవడం లేదని భక్తులు వాపోతున్నారు. 5 గంటలకు కన్నెపెల్లిలో బయలుదేరిన దేవత రెండున్నర గంటల పాటు ఆలస్యం కావడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజును సాయంత్రం 5 గంటలకు పడిగాపురంలోని గుడికి చేరుకున్నారు. సరైన పోలీసు బందోబస్తు లేక భక్తులు రద్దీ ఎక్కువగా ఉంది.



ఇక్కడనే రాత్రి 8 గంటల కావచ్చే సమయంలో ఆలస్యం అవుతుంది. గతంలో కూడా అర్ధరాత్రి పూట గద్దెలపైకి చేరుకుంది. ఈ సారి కూడా అదేతతంగం జరిగే విదంగా ఉందని భక్తులు అందరూ అధికారులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. ఊరట్టం ద్వారా మేడారానికి గోవిందరాజు చేరుకునే సమయం ఆసన్నమైంది. గోవిందరాజును పూజారులు అంతా ఆలస్యం చేయకుండా ముందుగానే మేడారంలోని ఆలయానికి చేర్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుణ్యాన్ని పెంపొందిస్తాయి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఉల్లాసం శరీర దారుఢ్యాన్ని పెంపొం దిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలో అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మేకల అభినవ స్టేడియంలో తెలంగాణ వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు క్రికెట్, సపక్ తక్రా బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను వరల్డ్ హిందూ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా పెరిక సురేష్ మీడియాతో మాట్లాడుతూ కేలో ఇండియా, కేలో తెలంగాణ జీతో నల్లగొండ అనే నినాదంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ యువత కోసం 38 మండలాల నుంచి 16 క్రికెట్ టీంలో ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. క్రీడల్లో కూడా పోటీతత్వం పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓబిసి మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపి రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రోత్సాహకరం ఉందన్నారు. జిల్లా నుండి 16 టీములు పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన విధంగా



370 ఎంపి సీట్ల దేశవ్యాప్తంగా సాధిస్తామని 400 సీట్లు కూడా ఎన్‌డిఏ భాగ స్వామ్యంతోని గెలవ బోతు న్నామని తెలియజేశారు. క్రికెట్‌లో గెలుపొందిన మొదటి బహుమతి రూ. 50వేలు, రెండవ బహుమతి రూ. 30వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్, తెలంగాణ సపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రేమ్‌రాజ్, స్పోర్ట్స్ మేనేజర్ బి. వెంకటేష్, సెపక్ తక్రా జాతీయ క్రీడాకారులు వికేష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎండి జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన డాక్టర్లకు వైద్యరత్నతో సత్కారం

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

ప్రతి సంవత్సరంలో సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న నల్లగొండ జిల్లాలకు చెందిన డాక్టర్లకు వైద్యరత్న బిరుదులతో హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మదర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఇచ్చినందుకు మదర్ ఫౌండేషన్‌కు సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యరత్న అవార్డులు అందుకున్న డాక్టర్లు అందరిని కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ అభినందనలు తెలిపారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజి తరువాయి :**

అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ స్టేషన్‌రోడ్డులో వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలకు సంబందించి కళ్యాణిలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు, వికలాంగుల ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు అర్హత కలిగిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నెలలుగా పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణి శారద, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం


*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



మన మాతృభాష ఎంతో గొప్పదని మన భావాలను మాతృ భాషలో మాత్రమే స్పష్టంగా వ్యక్తం చేస్తామన్నారు. మనకు చిన్నతనం నుంచి మాధుర్యాన్ని పంచిన మాతృ భాషను మరువకూడదన్నారు. అదే విధంగా ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషను మాట్లాడుతూ భాష పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పిల్లలకు మాతృ భాష గొప్పతనం తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఏటిపి రమేష్, ధనమ్మ, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:*



ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబూరావునాయక్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగు లు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంగోతు భగవాన్ నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కం నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవినాయక్, కోశాధికారి సక్రునాయక్, సపావత్ పాండునాయక్, మేరావత్ మునినాయక్, సర్దార్‌నాయక్, శంకర్‌నాయక్, నాగేందర్‌నాయక్, ప్రసాద్‌నాయక్, పాండునాయక్, నాగేశ్వర్‌రావు నాయక్, నరేష్‌నాయక్, దత్తునాయక్, మంగ్తానాయక్, బుర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:*

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. బుధవారం ప్రాజెక్టు అనుముల పరిధి హాలియాలోని గురుకుల పాఠశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వారిచే బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, స్వరక్షణ, డీహెచ్ ఎండబ్ల్యు, బాలిక సాధికారత గురించి అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు మిథాలీరాజ్, లక్ష్మీ, ప్రియాంక, స్నేహా, గురుకుల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త)

వరంగల్ నగరం దేశాయిపేటలోని సికెఎం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషను మరిచిపోతే తన మాతృమూర్తిని మరిచిపోయినట్లేనని, విద్యార్థులందరూ మాతృభాష గొప్పతనాన్ని తెలుసుకోవాలని, మనభాష పట్ల అంకిత భావం పెంపొందించుకోవాలన్నారు. ఈ దేశంలో ఉన్నా ఏరాష్ట్రంలో ఉన్నా మన మాతృభాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని, ప్రాథమిక విద్య మాతృభాషలో చదువుకున్న వాళ్లకు మానసిక పరిపక్వత బాగా పెంపొందుతుందని కొనియాడారు. ముఖ్యంగా పరభాషా జ్ఞానాన్ని సంపాదించి మాతృభాషలో దానియొక్క అర్థం వివరణ తెలుసుకోవాలని ఈ విధంగా ఎన్ని భాషలు వచ్చినా మాజీ ప్రధాని పివి.నర్సింహారావు మాతృభాషను ప్రేమించారు కాబట్టే ఆయన అనేక ఇతర భాష గ్రంధాలను తెలుగులోకి అనువాదం చేశారని, విద్యార్థులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, మాతృభాషపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. అలాగే బ్లూమ్స్ పబ్లిక్ స్కూల్ కొత్తవాడ, వరంగల్ విద్యార్థిని విద్యార్థులు సికెఎం కళాశాలకు విచ్చేసి జువాలజీ, బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో ఉన్నటువంటి మ్యూజియం ల్యాబ్‌లను సందర్శించడం జరిగింది. అనంతరం బ్లూమ్స్ కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ సికెఎం కళాశాల ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ధర్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ లక్ష్మి, డాక్టర్ ధర్మయ్య, తెలుగు విభాగం అధ్యాపకులు కృష్ణవేణి, శాఖమూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు

## ముగిసిన రాష్ట్రస్థాయి అండర్ -16 కబడ్డీ పోటీలు

- హోరాహోరీగా సాగిన కబడ్డీ పోటీలు
- బాలుర విభాగంలో మొదటి బహుమతి హైద్రాబాద్
- బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లా

చింతలపాలెం ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)



చింతలపాలెం మండలకేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అండర్ -16 సబ్ జూనియర్ బాల, బాలికల టోర్నమెంట్ కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగి రాత్రి ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ కావడంతో క్రీడా ప్రాంగణం మొత్తం వీక్షకులతో నిండిపోయింది. బాలుర విభాగంలో మొదటి బహుమతి హైద్రాబాద్ జట్టు. రెండవ బహుమతి మేడ్చల్ జిల్లా. మూడవ బహుమతి నాగర్‌కర్నూల్ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా జట్లు కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లా, రెండవ బహుమతి కొత్తగూడెం జిల్లా, తృతీయ బహుమతి నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలు దక్కించుకున్నాయని క్రీడా నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, క్రీడా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యోగానందలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి

## -అధిక సంఖ్యలో రానున్న భక్తులు

నాగారం,ఫిబ్రవరి21, (ప్రభాతవార్త :

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమైయ్యాయి. ప్రతి సంవత్సరం మాఘశుద్ధ పౌర్ణమి మొదలు కొని 18 రోజులపాటు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. దేవాలయానికి రంగులు వేసి ఆలయాలను శుభ్రం చేసి తగు ఏర్పాట్లు చేశారు. తొలి మూడు రోజులు అధ్యయనోత్సవాలు జరుగుతాయి. 23న ధ్వజారోహణం, 24న కళ్యాణోత్సవం, 26న రథోత్సవం, 28న పొన్నోత్సవం, మార్చి 5న పారువేట కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు.

-అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఆలయంలో అన్నదానం జరగనుంది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.



మూడు రోజులపాటు కబడ్డీ పోటీలు కూడా ఉండున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## నూతన డిఎస్పీని సన్మానించిన తొనుకునూరి సైదులు గౌడ్

నూతనకల్,21ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



సూర్యాపేట నూతన డిఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి.రవికుమార్‌ను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం సూర్యాపేటలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తొనుకునూరి సైదులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ మోడీ రావాలి

నాగారం,ఫిబ్రవరి21, (ప్రభాతవార్త :



దేశం సుభిక్షంగా ఉండాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మళ్లీ మోడి కావాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్రలో పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే ప్రజల సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకుల బొబ్బ భాగ్యరెడ్డి, మండల అధ్యక్షులు మొల్కాపురి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి దేశగాని నరసయ్య, పుల్లారావు, గిరిప్రసాద్, భాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చల్లా తేజ సహకారం అభినందనీయం

నూతనకల్,21ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థిక సహాయంతో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్,ప్యాడ్‌లు ,పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయం అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తోపాటు పరీక్ష ప్యాడ్‌లు ,పెన్నులు అందజేశారు.లింగంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్, నాయకులు గంగయ్య, దయాకర్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సైదులు,పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

ఆలేరు,ఫిబ్రవరి21, (ప్రభాతవార్త :

ఆలేరు మండల కేంద్రం, కొలనుపాక గ్రామంలో సమ్మక్క సారక్క వెంచర్‌లో అంగరంగ వైభవంగా సమ్మక్క సారక్క ప్రారంభమైంది. జాతర బుధవారం సమ్మక్క సారక్క నిర్వాహకులు సబితా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా సమ్మక్క సారక్క వెంచర్‌లో జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం గద్దెలపైకి సమ్మక్కను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ గిరిజన జాతర 21, 22, 23, 24 తేదీల్లో గద్దెలపైకి సమ్మక్క, సారక్క, పడిగిద్ద రాజు, గిరిజన దేవతలు గద్దెల పైకి రావడం జరుగుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండే ప్రతి ఏటా వేలకొద్ది భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని ఆమె తెలిపారు. వచ్చే భక్తులకు ఇక్కడ భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. కోరిక కోరికలను తీర్చే వనదేవతలని తెలిపారు.

## వేసవిలో దాహార్తిని తీర్చుతాం

*దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



రాభోయే వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తామని ప్రత్యేకాధికారి ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని వెంకటాపురం, బీసీకాలనీలో బుదవారం మంచినీటి నిర్వాహణ పైప్‌లైన్, గేటువాల్ పనిచేయకపోతే పాతవి తొలగించి కొత్త గేట్‌వాల్‌ను వేయించారు. గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా గేట్‌వాల్‌ను వేయించారు. గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దటి లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*ఖానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన వనపర్తి సంజీవ(50) విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. సంజీవ మృతదేహాన్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావుతో పాటు మాజీ సర్పంచ్ రవితో పాటు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల పార్టీ వెంకటరామ్‌నర్సయ్య సందర్శించారు.

## సొసైటి మాజీ చైర్మన్ వర్ధంతి వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



చెన్నారావుపేట సొసైటి మాజీ చైర్మన్, సొసైటి డైరెక్టర్ స్వర్గీయ రాదారపు సాంబరెడ్డి చిత్రపటం వద్ద సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి నివాళ్లర్పించారు. స్వర్గీయ రాధారపు సాంబరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రోటరీక్లబ్, రెడ్డి సంఘం, మిత్రబృందంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సాంబరెడ్డి చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. అలాగే సొసైటికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, ఇస్లావత్ గోపి, జున్నుతుల రామాదేవి, మహేందర్‌రెడ్డి, సొసైటి సీఈవో చిట్టె రవి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం వెళుతున్న ఆర్టీసి బస్సుకు ప్రమాదం

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ మహాకుంభమేలగా ప్రసిద్ది చెందిన మేడారం జాతర ప్రారంభం అయింది. ఈ క్రమంలో భక్తులను మేడారం తీసుకెళ్తున్న ఆర్టీసి బస్సుకు ఘోర ప్రమాదం జరిగింది. మంచిర్యాల డిపో నుంచి మేడారం జాతరకు 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసి బస్సును జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలోని మేడిపల్లి అటవీప్రాంతంలో బొగ్గులారీ డీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసి డ్రైవర్‌తో పాటుగా లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే బస్సులో ఉన్న పలువురు ప్రయాణికులకు కూడా స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. కాగా ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరళించారు. ఈ సంఘటన గురించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు ఎల్కతుర్తి మండలానికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంలోని ధామేర గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామానికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారని మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్ర సేనా రెడ్డి, నాయకులు గోలి రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని సమ్మక్క సారమ్మ వన దేవతలు వనం విడిసి జనంలోకి వస్తున్న సందర్భంగా వారిని దామేర గ్రామంలో జరుగుతున్న జాతరలో భాగస్వాములు అవుతు భక్తులకు ఇతర సౌకర్యాలను కల్పించుటలో జాతర కమిటీ సభ్యులకు ముందస్తు ఏర్పాటు చేస్తే అంశాలపై దృష్టి సారించామని అన్నారు. అమ్మవార్లను దర్శించుకుని మండల కేంద్రంలోని పెండింగ్ పనులను పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుస్తారని అన్నారు.

## సారాలమ్మ రాకకి అన్నీ ఏర్పాట్లు పూర్తి

**-సర్వాంగ సుందరంగా గద్దెల ప్రాంగణం**

**-భక్తులతో కిక్కిరిస్తున్న మేడారం**

**-నిండిపోయిన క్యూలైన్‌లు**

**-అమ్మవారి సేవలో వివిధ శాఖల అధికారులు**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



తలుచుకుంటేనే కరుణించే తల్లులు సమ్మక్క సారాలమ్మలు..అట్లాంటి తల్లుల దర్శనం కోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు.అమ్మవార్లు ఎప్పుడు గద్దెలకు వస్తారా అని వేచి చూస్తున్న భక్తులు ఎంతో మంది బుధవారం సాయంత్రం గద్దె మీదకు రానున్న నేపథ్యంలో మేడారంకి భక్తుల దాకిడి పెరిగింది.వేకువజామున నుండే భక్తుల దాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిలాడుతున్నాయి.క్యూలైన్‌లన్నీ నిండి పోయాయి.వన దేవతల రాక సందర్భంగా సర్వాంగ సుందరంగా గద్దెల ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు.ప్రధాన ద్వారం వద్ద వివిధ రకాల పూలతో ఏర్పాటు చేసిన అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంటుంది.గద్దెల వద్ద ఎండోమెంట్, రెవెన్యూ,పోలీస్,ఫైర్, సింగరేణి రెస్క్యూ, ట్రాన్స్ కో, పంచాయతీ రాజ్ అధికారులు గద్దెల వద్ద అమ్మవారి సేవలో తరించిపోతున్నారు.గద్దెల వద్ద భక్తులు సమర్పించే బంగారాన్ని సానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు తీసివేస్తున్నారు.

## పోరాట స్పూర్తి త్యాగాల కీర్తి వన దేవతలు సమ్మక్క సారలమ్మ చరిత్ర మేడారం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

పోరాట స్పూర్తి త్యాగాల కీర్తి వన దేవతలు సమ్మక్క సారలమ్మ చరిత్ర మేడారం జాతర సందర్భంగా సకల జన కోటి భక్తులకు జంగా దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు.బుధవారం మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను జంగా దంపతులు కుటుంబసమేతంగా దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వన దేవతలను ప్రార్థిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా అమ్మవార్లను వేడుకున్నారు.



# కాటారం వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

33కేవి కాటారం సబ్‌స్టేసన్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కాటారం సబ్‌స్టేషన్ పరిధిలోని సంబంధిత గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటారం విద్యుత్ శాఖ ఏఈ మేఘానాథ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నకిలీ మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



నకిలీ మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జేడిఎ ఉషఅన్నారు. మండల కేంద్రంలో బుదవారం పురుగు మందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పురుగుమందులు విక్రయిస్తే తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. షాపుల ముందు ధరలను పట్టికలను పెట్టారన్నారు. నాణ్యమైన పురుగు మందులు విక్రయించారన్నారు. అనంతరం పంట క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిహెచ్ కృష్ణారెడ్డి, ఏవో దయాకర్, ఏఈవోలు హనుమంతు, మధు, రాజేష్, మోడెం విశ్వశాంతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వంను రాభోయే ఎన్నికల్లో గద్దెదించాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం మతతత్వాన్ని అట్టుపెట్టుకొని మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తుందని ఏఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలందరు ఏకం కావాలన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ గ్రామ పార్టీ కార్యదర్శి భూమ అశోక్, సభ్యులు ఎలకంటి కుమారస్వామి, బాషబోయిన పెద్ది రాజు, శివరాత్రి కుమారస్వామి, కడారి సురేష్, నల్లగొండ రాజ్‌కుమార్, పిల్లల చిరంజీవి, శ్రీరాముల ప్రశాంత్, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

*ఖానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

పంట పొలాలకు మందు పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రోన్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పెద్దమ్మగడ్డ గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన తుమ్మడి నర్సిరెడ్డి పంటపొలంలో డ్రోన్ సహాయంతో మందును పిచికారి చేస్తుండగా డ్రోన్ పడిపోవడంతో హడావుడిగా వెళ్లి డ్రోన్‌ను లేపే ప్రయత్నంలో డ్రోన్ మీదపడి వ్యక్తి కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా వెంటనే స్థానికులు చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరళించారు.

# వృద్ధులకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలి




కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

ఆస్పత్రిలో వృద్దులకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యారణ్యపురి హన్మకొండ జిల్లా తరుపున ఎంజీఎం వరంగల్ సూపరింటెండెంట్‌ను కలిసి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కొండ సురేఖకు విన్నవించాల్సిందిగా వినతిపత్రం రూపంలో అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, నియామవళి 2011అనుసరించి రాష్ట్రంలో మొదటిసారిగా వయోవృద్ధులకు ఔట్‌పేషెంట్ వార్డులను ఏర్పాటు చేసి వయోవృద్ధులకు త్వరితగతిన వైద్యసేవలు ఏర్పాటు చేసిందని, ఇదే క్రమంలో రాష్ట్రంలో మొదటిసారిగా ఎంజీఎంలో ప్రత్యేకవార్డుల సదుపాయాలతోకూడిన వార్డు ఏర్పాటు చేయాలని బుధవారం ఎంజీఎం సూపరింటెండెంట్‌ను వినతిపత్రం ద్వారా



కోరినట్లు తెలిపారు. ఉత్తరతెలంగాణకు గుండెకాయలాంటి ఎంజీఎం ఆస్పత్రిలో సిబ్బంది వైద్యసేవలకు వచ్చిన వృద్దులను, మహిళలను చులకన చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ వారిపై కేకలు వేస్తు అరుస్తున్నారని, సిబ్బందిని ప్రజలకు సవలు అందించుటకు నియమించబడిన వారని మరిచి సామాజిక స్పృహలేకపోవడం వలన వైద్యసేవకు వచ్చిన ప్రజలు మానసిక క్షోభకు గురవుతున్నారని సూచించారు. సూపరింటెండెంట్ చంద్రశేఖర్ వృద్దులకు ప్రత్యేక వార్డు ఏర్పాట్లపై ప్రభుత్వం తగిన ప్రతిపాదనలు పంపి తదనుగుణంగా ప్రారంభించుటకు చొరవ తీసుకుంటానని తెలియచేశారన్నారు. కార్యక్రమంలో యుగంధర్, కొండ్రెడ్డి మల్లారెడ్డి, వరంగల్ జిల్లా ప్రతినిధి వర్దేల్లి మలహాల్‌రావు, సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 26నుంచి కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమ్మె

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు ఈనెల 26నుంచి సమ్మె చేస్తామని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి సమ్మెనోటసు వినతిపత్రంను బుధవారం అందచేశారు. పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ 16పీరియడ్లతో వర్క్‌చేసి పార్ట్‌టైం అధ్యాపకులను గతంలో ఆటోమెటిగ్గా కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేసేవారు. 2014 జూన్ తరువాత కేయూలో ఫుల్ వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులు ఒక్కరిని కూడా కాంట్రాక్టుల అధ్యాపకుడిగా కన్వర్షన్ చేయలేదు. కాబట్టి ఫుల్ వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని తక్కువ వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు పీరియడ్ రెమ్యునరేషన్ 700 నుంచి 1000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26నుంచి సమ్మె చేయడానికి సంఘం బాధ్యులు నిర్ణయించాం ˇన్నారు. కార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకులు డాక్టర్ దేవోజి, డాక్టర్ సంజీవ్, డాక్టర్‌కుమార్, డాక్టర్ శంకర్, డాక్టర్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

## శానిటేషన్, మలేరియా సిబ్బంది గ్యాగ్ వర్క్

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



బల్దియా పరిధిలో 52వ డివిజన్ రాంనగర్, బస్ డిపో ప్రాంతాలలో బుధవారం శానిటేషన్, మలేరియా సిబ్బంది సంయుక్తంగా గ్యాంగ్ వర్క్ నిర్వహించినట్లు బల్దియా బయాలజిస్ట్ మాధవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యల్లో భాగంగా 52వ డివిజన్ పరిధిలోని రాంనగర్, బస్‌డిపో ప్రాంతాలలో గ్యాంగ్ వర్క్ నిర్వహించి డ్రైనేజీలు, కాల్వలు, రోడ్‌లను శుభ్రం చేయించడం, పొదలు, పిచ్చిమొక్కల తొలగింపుతోపాటు మలేరియా సిబ్బందిచే నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో టేమోపాస్ స్ప్రేతోపాటు ఇంటి ఆవరణలో ఇండోర్ స్పేస్ స్ప్రే, పైరిత్రం, ఏసీఎంతో పిచికారి చేయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, సబ్ యూనిట్ అధికారి లింగమూర్తి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు భీమయ్య, యాదయ్య, హెల్త్ అసిస్టెంట్లు సంపత్, అజీజ్ అర్బన్ మలేరియా, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రంలో మళ్లీ మోదీ సర్కార్ ఖాయం

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



కేంద్రంలో మరోసారి మోదీ సర్కారు రావడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. బుధవారం నగరంలోని వెంకట్రామ జంక్షన్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఔర్ ఏక్‌బార్ మోదీ సర్కార్ నినాదంతో చేపట్టిన ర్యాలీ బుధవారం నగరానికి చేరుకుంది. ఈమేరకు చత్తీస్‌ఘడ్ నుంచి బయలుదేరిన బీజేపీ యువమోర్చ మహిళా నాయకులు రానయలీగా చేరుకోగా వారికి గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ చేసిన సంక్షేమ పథకాలే పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తుందన్నారు. అబ్‌కీ బార్ విశ్వగురు సర్కార్.. దేశ్‌కా వికాస్ మోదీజీ కిసాస్ అనే నినాదంతో శ్రేణులు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎస్సీమోర్చ నాయకులు మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా ప్రెసిడెంట్ ఎ.భరత్‌వీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమేశ్వర వర్మ, నర్సంపేట అసెంబ్లీ కన్వీనర్ మనీష్, సందీప్, అరుణ్ పాల్గొన్నారు.

## వాహనా దారులకు ఇబ్బందులు కలగకుండా గుంతలను పూడ్చిన ఎస్ఐ రాజ్‌కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో పైఅధికారుల ఆదేశాల మేరకు మేడారం, ముల్కనూర్ ధామెరా కొత్తకొండ్డ జాతరలకు వచ్చిపోయే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా మొరముతో చదును చేశారు. వివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి భక్తులకు ఆటంకాలు కలగకుండా సజావుగా వెళ్లేందుకు మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. అలాగే ఇరువైపులా పోలీస్ యంత్రాంగంతో వాహనాలను నిలపకుండా దూర ప్రాంతంలో వాహనాలను నిలిపేందుకు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు పుర్యవేక్షణ చేస్తున్నట్లు వారన్నారు. మండల కేంద్రంలో దుకాణ సముదాయం పక్కన ట్రాఫిక్ జాము కాకుండా పర్యవేక్షణలో చేస్తున్నట్లు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు భక్తులను దాటించే క్రమంలో ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ యంత్రాంగం ముందస్తు పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్ తోపాటు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కృష్ణమోహన్, బక్కయ్య తదితర పోలీస్ యంత్రాంగం పర్యవేక్షిస్తున్నారు.

## దామెరలో సమ్మక్క సారలమ్మ జారతను పర్యవేక్షించిన ఎంపీపీ, ఎంపీడీవో

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామంలో తెలంగాణ పండుగలో భాగంగా సమ్మక్క సారలమ్మ జాతర దామెరిలో జరుగుతన్న సందర్భంగా ఎలుకతుర్తి మండల ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీవో ఎన్.విజయ్‌కుమార్‌తో పాటు కమిటీ మెంబర్లు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భక్తులకు సకల సౌకర్యాలను కమిటీ సభ్యులు సమకూర్చాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సిహెచ్.రవి, ఎంపీటీసీ గొర్రె ఆదం, రజిని, వెంకన్న, కోఆప్షన్ సభ్యులు ఎండి.కమురుద్దీన్, గ్రామ కార్యదర్శి మిల్కరి గణపతి, ఎల్కతుర్తి గ్రామ కార్యదర్శి తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ రామ్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ కడారి బిక్షపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ప్రమాణస్వీకారం చేసిన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌ను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేయూ ఎన్ఎస్‌యుఐ నాయకుడు అలువాల కార్తిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా వినయ్‌కుమార్, మారానత వరుణ్ బాబు, సయ్యద్ మినాజ్‌హుస్సేన్, సయ్యద్ కాలిద్ పాల్గొన్నారు.

## జాతర సేవకు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :




మేడారం సమ్మక్క సారలమ్మ గిరిజన జాతరలో వాలంటరీ సేవలు అందించడానికి హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి 70మంది విద్యార్థులు మేడారం జాతరకు బుధవారం బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా మరొక 70మంది అగ్రంపాడుజాతరలో సేవలు అందించుటకు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. జాతరకు వెళ్లే విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులుగా భక్తులకు ఉత్తమమైన సేవలు అందించాలని, ఎక్కడ ఎవరితో గొడవలు పడవద్దని కేవలం సామాజిక సేవకే అంకితం కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ కనకయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చందులాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గుల వాగుపై డ్యాం నిర్మించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్**
**సిపిఐ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం**
**సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎండీ. అమ్జద్ పాషా**

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*



బొగ్గుల వాగుపైన డ్యాం నిర్మించి రాయినిగూడెం, అంకన్నగూడెంతో పాటు 20 గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్పించాలని సిపిఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ములుగు మండలంలోని రాయినిగూడెం, సర్వాపూర్ గ్రామాల నుండి సిపిఐ గ్రామశాఖ బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు సిపిఐ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో తవిటి నారాయణ, మంకిడి కృష్ణ, ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, వట్టం సమ్మయ్య, యాట అనిల్, కల్తి తిరుపతి, గాందెర్ల ముత్తయ్య, చిడం సమ్మయ్య, చిడం గంగయ్య, చల్లూరి లక్ష్మయ్యలు ఉన్నారు. పార్టీలో చేరిన వారిని జంపాల రవీందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎండీ అమ్జద్ పాషా మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సిపిఐ పార్టీ ముందుందని అన్నారు. సిపిఐ పార్టీలో చేరిన వారికి తామంతా అండగా ఉంటామని తెలిపారు. బొగ్గుల వాగుపైన డ్యాం నిర్మిస్తే 20 గ్రామాల ప్రజలకు నీటి కొరత ఉండదని అన్నారు. పట్టాలు రాని పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, గుంజ శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రియనేస్తం ట్రస్టు ఆధ్వర్యంలో రామప్పలో చలివేంద్రం ఏర్పాటు

**ట్రస్టు సేవలు అభినందనీయం**
**త్రాగునీటిని భక్తులకు అందిస్తాం**
**రామప్ప ఈఓ ఈఓ బిల్ల శ్రీనివాస్**
**ప్రియనేస్తం ట్రస్టు ఫౌండర్ పింగిలి నాగరాజు**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మేడారం నుండి తిరుగు ప్రయాణంలో రామప్పకు వచ్చే భక్తులకు త్రాగునీటిని అందించేందుకు ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపకులు పింగిలి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వెంకటాపూర్ తహసీల్దార్ వీరభద్రం ప్రారంభించారు. కాగా రామప్ప దేవాలయానికి చెందిన రిఫ్రిజిరేటర్‌ను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చామని ఈఓ బిల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాక అధ్యక్షులు పింగిలి నాగరాజు, ఎల్కతుర్తి శ్రీహరి, సంతోష్, స్వప్న, స్రవంతి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండోప తండాలుగా తరలుతున్న భక్తులు

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

తెలంగాణ లో మహా కుంభమేళా, ఆసియా ఖండంలోని రెండవ అతిపెద్ద కుంభమేళ జాతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకునేందుకు భక్తులు లక్షలాది సంఖ్యలో తండోపతండాలు తరలి వస్తున్నారు. జాతరకు వచ్చిన భక్తులు తప్పి పోకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తప్పిపోయిన వారిని పోలీసులు మైకుల ద్వారా తెలియపరిచి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. జాతరలో ఎక్కువగా 35 సంవత్సరాలు పైబడిన వారే తప్పిపోతున్నారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పిపోయిన వారి సమాచారాన్ని తెలియజేస్తున్నారు. ఒక్కో సహాయ కేంద్రంలోని ఒక సెక్టారు ఆఫీసర్, ఏడుగురు సహాయక అధికారులు సేవలందిస్తున్నారు.

## జనసంద్రంగా మారిన జంపన్న వాగు

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర సందర్భంగా జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాల కారణంగా జన సంద్రంగా మారింది. నేడు మహా జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానున్న నేపథ్యంలో కన్నెపల్లి నుండి బుధవారం రాత్రి సారలమ్మ గద్దెకు రానుంది. ఆనవాయితీ ప్రకారం ముందుగా జంపన్న వాగు కు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరిస్తూ తలనీలాలు సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను నియమించి జంపన్న వాగు పరిసర ప్రాంతాలు కలుషితం కాకుండా చర్యలు చేపట్టింది. వేల సంఖ్యలో మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల్లు కనెక్షన్‌లు ఏర్పాటు చేసింది.



## గ్రామ దేవతలకు ఆదివాసీ పూజలు

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

: మేడారం జాతర సందర్భంగా ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ మహా జాతరకు అంకురార్పణ జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఆదివాసీలు గొట్టు గోత్రం సంబంధీకులు మేడారం గ్రామంలోని గ్రామ దేవతలకు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు.

## మేడారంలో మెరుగైన వైద్యం

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*



నాలుగు రోజుల పాటు మేడారంలో తెలంగాణ ప్రభుత్వం ములుగు జిల్లా వైద్యశాఖ మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రోజున వైద్యశాలలో సుమారు 1000 మందికి పైగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేశారు. పరిస్థితి విషమంగా ఉంటే వారిని తాడ్వాయిలోని వైద్యశాల లేదా ములుగు వైద్యశాలకు తరలిస్తున్నారు. ములుగు ఆసుపత్రిలో 15 మంది వివిధ శాఖలకు సంబంధించిన డాక్టర్లు, 30 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. 33 మొబైల్ హెల్త్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని డా. మధుసూదన్ తెలిపారు.

# ములుగు వార్త

## మేడారంలో రెడ్ క్రాస్ వాలంటీర్ల సేవలు

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*



మేడారం భక్తులకు విశిష్ట సేవలే లక్ష్యంగా మేడారం జాతరలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వాలంటీర్లు పాల్గొన్నారు. జాతర పరిసర ప్రాంతాలు భక్తుల సేవలకై 26 మంది జూనియర్ వాలంటీర్ లు భక్తులకు విశిష్ట సేవలు ప్రారంభించారు. జాతర పరిసర ప్రాంతాల్లో సెక్టార్‌కు, క్యూలైన్‌లలో భక్తుల సేవలతోపాటు ప్రమాదవశాత్తు అత్యవసర పరిస్తితుల్లో సహాయం చేస్తామని వాలంటీర్లు తెలిపారు.

## జాతర సందర్భంగా నాలుగు రోజులు ఇసుక విక్రయాలు నిలిపివేత

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మేడారం జాతర భక్తుల ట్రాఫిక్ దృష్ట్యా నాలుగు రోజులు ఇసుక విక్రయాలు నిలిపివేసినట్లు తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ తెలిపారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర దృష్ట్య ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో ఈ నెల 21 నుండి 24 వరకు ఇసుక లోడింగ్ అన్ లైన్ విక్రయాలు నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మేడారంలో కాలుష్య నియంత్రణ మండలి

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మేడారం జాతరలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణానికి కాపాడేందుకు సేవలందించనున్నారు. జాతరలో పర్యావరణాన్ని ప్రభావాన్ని తగ్గించడం సాలిడ్ వేస్ట్ లను తొలగించనున్నారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చిన్న అటవీ ప్రాంతం దాదాపు కోటి మందికి పైగా యాత్రికులు రానున్నారు. వారి పారిశుధ్యం, త్రాగునీటి అవసరాలను పూర్తిగా తీర్చడం ఇబ్బంది ఉంటుంది. ప్లాస్టిక్ వాడకం, చెట్లను నరకడం, వ్యర్థ పదార్థాల తొలగింపు, ఘన వ్యర్థాలలో ఆహార వ్యర్థాలు, రోడ్లు ఊడ్చడం, కోళ్ళు, మేకలు, గొర్రెలు కోసిన వ్యర్థాలు తొలగిస్తారు.

## ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్ ప్రారంభించిన సీతక్క

*ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింభించేలా ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూం, హ్యాండీ క్రాఫ్ట్స్ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మేడారం జాతరలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులను ఆకట్టుకునే విధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 20 మంది ట్రైబల్ కళాకారులు తయారు చేసిన దుస్తులు, వస్తువులను ఈ సమ్మేళనంలో ఏర్పాటు చేసి అమ్మకాలకు పెట్టడం జరిగిందని తెలిపారు.



# మేడారం తరలి వెళ్లిన శ్రీ గోవింద రాజులస్వామి

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):

ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి గ్రామంలో కొలువై ఉన్న గోవింద రాజులకు బుధవారం ఆలయ ప్రధాన పూజారి దబ్బకట్ల గోవర్దన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం డోలు వాయిద్యాలతో భక్త కోలాహలం నడుమ గోవిందరాజుల రూపమైన పడిగెను తలపతి, వడ్డేలు భుజాన ఎత్తుకొని బయలు దేరగా, భక్తులు తమ ఇళ్ల ముందు





వారపోసి స్వాగతం పలుకుతూ స్వామివారికి పసుపు కుంకుమలు, టెంకాయలు సమర్పించి తమ కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు.



అనంతరం గ్రామ పుర వీధుల గుండా స్వామివారిని భక్త జన సమూహం నడుమ మల్యాల గ్రామం మీదుగా అడవి మార్గాన 15 కిలోమీటర్లు కాలినడకన బయలుదేరి మేడారానికి చేరుకొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం స్వామివారు గద్దెలపై కొలువుతీరారు. ఈ కార్యక్రమంలో దబ్బకట్ల జనార్ధన్, దబ్బకట్ల రాజారాం, నాగేశ్వరరావు, నాగులమ్మపూజారి పోదెం బాబు, దబ్బకట్ల అర్జున్‌రావు, దబ్బకట్ల కృష్ణారావు, అందె విష్ణు తదితరులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ ఖాజా మోహిద్దీన్, ఆర్ఐ శ్రీనివాస్, గంపల శంకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటర్‌ప్లాంట్స్ సీజ్ చేస్తాం

**-వాటర్‌ప్లాంట్స్‌ను తనిఖీ చేసిన అధనపు కలెక్టర్**

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

మహబూబాబాద్,ఫిబ్రవరి21,(ప్రభాతవార్త)



నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటర్‌ప్లాంట్స్‌ను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని వాటర్‌ప్లాంట్స్‌ను మున్సిపల్ కమీషనర్ రవీందర్‌తో కలసి పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటులో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అన్ని అనుమతులు పొందిన తర్వాతనే ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బి.ఐ.యస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని లేని వారి వాటర్‌ప్లాంట్స్‌ను సీజ్ చేస్తామన్నారు. మంచినీటి శుభ్రత ప్రమాణాలు పరిశీలించి వివిధ ప్లాంట్ల నుండి పరీక్షల నిమిత్తం నీటి శాంపిల్స్‌ను సేకరించడం జరిగిందన్నారు. ఆయన వెంట డిఈ ఉపేందర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ రాజేష్ ఉన్నారు.

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త)

భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో గత జూలై 27న భారీ వర్షాలకు పాడి పశువులు(బర్రెలు) కొట్టుకుపోయి చనిపోగా బుధవారం 57మంది లబ్ధిదారులకు పాడిపశువులను భూపాలపల్లి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా 57బర్రెలను లబ్ధిఆరులకు అందజేశారు. అదేవిధంగా మోరంచపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. 30లక్షలతో నిర్మించ తలపెట్టిన ఎనర్జీ స్కీం కింద సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు





త్వరలోనే ఆదుకుంటామని అదేవిధంగా గ్రామంలోని చెంచులు నిర్మించుకున్న ఇంటికి ప్రభుత్వపరంగా ఇసుకను ఇప్పించడం గ్రామంలో మంచినీటి బోర్లను మోటార్లను ఇవ్వడం జరుగుతుందని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో పాఠశాల కూలిపోయే స్థితిలో ఉన్నందున నూతన పాఠశాలకు మంజూరి చేస్తానని హామీ ఇవ్వారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తనవంతుగా గ్రామ ప్రజలకు అందిస్తానని నష్టపోయిన కుటుంబాలను ఏదోకొంత ఆర్థిక సాయం అత్యధికంగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి శ్రీదేవి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ పరిపాలన అధికారి, వెటర్నరీ డాక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, రామినేని రవీందర్, నరెడ్ల తిరుపతి రెడ్డి, చుక్క రమేష్ గౌడ్, సూదాటి దేవేందర్, పైడిపల్లి వెంకటస్వామి, కౌటం కమలాకర్, చింతల ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో రెవెన్యూ సమస్యల మేళా..

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త :



బల్దియాలో నిర్వహించిన రెవెన్యూ సమస్యల పరిష్కార మేళాలో బుధవారం కాశీ బుగ్గ సర్కిల్ పరిధికి సంబ ంధించిన ఐదు, కాజీపేట సర్కిల్ పరిధికి సంబంధించి ఏడు దరఖాస్తులు మొత్తం 12 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతీ బుధ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహి స్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటినిర్మాణం, ఇంటిపన్ను, సవరణ, యజమాని పేరు, సవరణ, ఇంటినంబర్‌సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు, ఇంటిపన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్క రిస్తామని అదనపు కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో సూపరింటెండెంట్ అనిల్, సీనియర్ అసిస్టెంట్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

**-పలువురికి తీవ్రగాయాలు..ఆసుపత్రికి తరలింపు**

**-మేడారం జాతరకు వెళ్తుండగా ఘటన..!**

కాటారం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త)

ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి శివారులో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోకు చెందిన మేడారం స్పెషల్ బస్సు నెంబర్ ఏపి29జెడ్2166మంచిర్యాల నుండి మేడారం వెళ్తుండగా కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామ శివారుకు చేరుకోగానే భూపాలపల్లి నుండి వస్తున్న టిప్పర్ లారీ నంబర్ టిఎస్22టి3190 డ్రైవర్ ఎండి హర్షద్ తన లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బస్సును ముందు నుండి గుద్దగా ఫిర్యాది/కండక్టర్ అయిన రెడ్డిపేట్ గ్రామం కామారెడ్డికి చెందిన బాలయ్యకు ఎడమ కాలి, చాతిలో దెబ్బ తగిలింది. డ్రైవర్ ఇస్మాయిల్‌కు కుడి మోకాలికి, కుడి చేతికి, కుడికన్నుకు, స్టేఫిన్ డ్రైవర్



యండి ఆలీకి కుడి మోకాలికి, నడుముకి రక్తం గాయం కాగా కొంత మంది ప్రయాణీకులకు స్వల్పగాయాలు అయినట్లు తెలిపారు. ఫిర్యాదుపూ కాటారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## మేడారం జాతరకు 15లక్షల ఉచిత మాస్కుల పంపిణీ

కలెక్టరేట్(ములుగువాడ), ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త :

మేడారం జాతరకు 15లక్షల మాస్కులను ఫార్మాస్యుటికల్ డిస్ట్రిబ్యూటర్లు తెలంగాణ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా ఉచితంగా అందించారు. ఇటీవల హెల్త్ సెక్రటరీ, టీఎస్‌ఎంఎస్ఐడీసీ ఎండి సమక్షంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా ఎక్కువ మొత్తంలో మాస్కులను సమకూర్చాలని ఆదేశించారు. వెంటనే హెల్త్ సెక్రటరీ క్రియాన, ఎండి.ఆర్‌వి.కర్నన్లు వెంటనే చొరవ తీసుకుని ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.కౌటిల్యాను సరఫరాదారుల ద్వారా డొనేషన్ల ద్వారా సమకూర్చాలని ఆదేశించారు. ఈమేరకు అనిత టెక్స్టైల్ ఆరులక్షలు, ఎస్‌ఎస్‌వి ఏజెన్సీస్ 5లక్షలు, వెంకటసాయి ఫార్మాసర్జికల్స్ 2లక్షలు మొత్తంగా జాతరకు 15లక్షల మాస్కులను టీఎస్‌ఎంఎస్ఐ డీసీ ద్వారా స్వచ్ఛందంగా సరఫరాదారులు మొత్తం 15లక్షలు విరాళంగా అందచేసినట్లు ములుగు డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లం అప్పయ్య తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**-కాళేశ్వరం ఎస్సై భవాని సేన్**

కాళేశ్వరం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశవరం ఎస్సీకాలనీ వద్ద బుధవారం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను బుధవారం నిర్వహించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా రద్దీ ఎక్కువగా ఉండడంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుండి భక్తులు అధిక సంఖ్యలో తల్లుల దర్శనం కోసం ప్రయివేటు వాహనాల్లో అధిక స్పీడ్‌తో వెళ్తున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీలలో భాగంగా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించి పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించారు. అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి వదిలేశారు. వారివెంట సివిల్, సిఆర్ పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.










# జనజాతర సందోహం

# మేడారం










## నేడే సమ్మక్క ఆగమనం

-కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం మెరిసే

-సమ్మక్క దేవత రాకకోసం ఏర్పాట్లు నిమగ్నమైన అధికార యంత్రాంగం

-చిరువెన్నెలై కాంతులతో మెరిస్తున్న చిలకలగుట్ట

-మూటముల్లే తలపై పెట్టుకుని పిల్లాపాపలతో మేడారం బాటపట్టిన భక్తులు

-మేడారం దారులన్ని భక్తజనం, వాహనాలన్ని జాతర వైపే

-దేవత ఆగమనానికి సిద్ధమైన సమ్మక్క పూజారులు

-దేవతల ఆగమనాన్ని చూసేందుకు మేడారం రానున్న ముగ్గురు మంత్రులు

***మేడారం, ప్రభాతవార్త :***

చిలకలగుట్టపై కొలువుదీరిన సమ్మక్క దేవత బుధవారం రాత్రి రానుంది. దేవతను తీసుకువచ్చేందుకు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలించి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్ధాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్ లైట్ల వెలుతూరులో దేవత కదులు తుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగ మనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.
















# జనజాతర సందోహం

# మేడారం










## నేడే సమ్మక్క ఆగమనం

-కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం మెరిసే
-సమ్మక్క దేవత రాకకోసం ఏర్పాట్లు నిమగ్నమైన అధికార యంత్రాంగం
-చిరువెన్నెలై కాంతులతో మెరిస్తున్న చిలకలగుట్ట
-మూటముల్లే తలపై పెట్టుకుని పిల్లాపాపలతో మేడారం బాటపట్టిన భక్తులు
-మేడారం దారులన్ని భక్తజనం, వాహనాలన్ని జాతర వైపే
-దేవత ఆగమనానికి సిద్ధమైన సమ్మక్క పూజారులు
-దేవతల ఆగమనాన్ని చూసేందుకు మేడారం రానున్న ముగ్గురు మంత్రులు

*మేడారం, ప్రభాతవార్త :*

చిలకలగుట్టపై కొలువుదీరిన సమ్మక్క దేవత బుధవారం రాత్రి రానుంది. దేవతను తీసుకువచ్చేందుకు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలించి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్ధాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్ లైట్ల వెలు తూరులో దేవత కదులు తుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగ మనాన్ని అడ్డు కోకుండా యాటను బలిస్తారు.













జనగామ వార్త



# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశ్వకర్మ పథకం కింద వడ్రంగి, వడల తయారీ, కమ్మరి, స్వర్ణకారులు, శిల్పాకారులు, చెప్పులు కుట్టేవారు, తాపీపనిచేసేవారు, బుట్టలు తయారుచేసేవారు, నాయిబ్రాహ్మణులు, రజకులు, దర్జీలు, తాళాలు తయారీదారులు, మాలకారులు, పూల తయారీదారులు అర్హులని, రిజిస్ట్రేషన్‌కోసం



ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ లింక్ ఫోన్‌నంబర్ తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు శిక్షణ, ఐడీకార్డు, సర్టిఫికెట్ ఇవ్వబడునని తెలిపారు. మొదటి విడత రూ.1లక్ష లోన్ 18నెలలు రీపేమెంట్ రెండవ విడత రెండులక్షల లోన్, రీపేమెంట్ సంవత్సరానికి ఐదుశాతం వడ్డీ ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్రచారి, గౌరవ అధ్యక్షుడు సోమన్న, కోశాధికారి కాసోజు సమ్మెచారి, సహాయ కార్యదర్శికడార్ల భానుచందర్, ఆరేంద్ర అరవింద్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

జనగామ టౌన్, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



మాతృభాష నేర్చుకున్నట్లయితే ఏ భాషనైనా సులభంగా నేర్చుకోవచ్చునని ధర్మకంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్‌రావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన బుధవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభాష నేర్చుకున్నట్లయితే ఏ భాషనైనా సులభంగా నేర్చుకోవచ్చునని, అదేవిధంగా తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా చెబుతారని వివరించారు. ఈసందర్భంగా బహుభాషా కోవిదులు అయినటువంటి మాజీ ప్రధాని పీవీ నరసింహారావును గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులచే తెలుగు పద్యాలు, నృత్య పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల భాషా పండితులు శేషుకుమార్, భవాని, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

జనగామ రూరల్, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాలలో రాణించాలని ఎంపీపీ కళింగరాజు అన్నారు. బుధవారం జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కళింగరాజు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాలలోరాణించాలని, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, సత్ప్రవర్తనతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తోటి విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత వెలువడుతుందని, ఉపాధ్యాయులపట్ల సమాజంపట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో మాజీఎస్ఎంసీ చైర్మన్ సోమనబోయిన అశ్విని, ఉపాధ్యాయులు ఫాతిమామేరి, కందుకూరి నీలిమ, మేకల శ్రీనాథ్, గౌసియాబేగం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డి మృతిపట్ల నివాళులు

పాలకుర్తి, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలోని నారబోయిన గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రెంటల వెంకట్‌రెడ్డి మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్‌గౌడ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, వావిలాల గ్రామపార్టీ అధ్యక్షులు కోల వేణు, నారబోయినగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు చిక్కుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

లింగాలఘణపురం, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



లింగాలఘణపురం జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు గుడివంశీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. లింగాలఘణపురం మండలకేంద్రంలో భారాస రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూసరి గణపతి, బోయిని రాజు, గవ్వల మల్లేశ్, కాటం కుమార్, కారంపూడి చంద్రయ్య, కేమిడి యాదగిరి, జెగ్గం ఆనంద్, ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



వరంగల్ పోలీస్ కమిషనర్ సూచన మేరకు మేడారం వెళ్లు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడుపాలని దేవరుప్పుల ఎస్ఐ చెన్నకేశవులు జాతీయ రహదారిపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

## టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



టీఎస్ యుటీఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చిదురాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా టేకులపల్లి జంపయ్య, ఉపాధ్యక్షులుగా ఎ.శ్రీనివాస్, బి.పవన్ కుమార్, నర్సింహులు, విజయ, వినోద్, వెంకటేశ్వర్లు, చక్రధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషిచేస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి సీఆర్‌సీని వేగవంతం చేయాలని వారు అన్నారు. అదేవిధంగా బదిలీలు, పదోన్నతులు చేపటిన డీఎస్సీ నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వాణి హైస్కూల్‌లో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

బచ్చన్నపేట, ఫిబ్రవరి21 (ప్రభాతవార్త :



బచ్చన్నపేటలోని వాణి హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులు బోధించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రధానం చేసి వారిని అభినందించారు. ఉన్నత తరగతుల బోధించిన వారిలో ప్రథమ బహుమతి కామిడి వర్షిణి, ద్వితీయ కె.బబిత, భాషాపండితుల విభాగంలో ప్రథమ రాయగిరి లక్ష్మీప్రసన్న, ద్వితీయ రీనాబేగం, ప్రైమరీలో ప్రథమ జి.వర్షిత, ద్వితీయ ఎస్.మాధురి, భాషాపండితులలో ప్రథమ పి.మధుప్రియ, ద్వితీయ కె.అఖిరానందన్ పొందారు. ప్రీప్రైమరీలో ప్రథమ ఎస్.శ్రీవల్లి, ద్వితీయ జ్యోతివైష్ణవి పొందారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఆలూరి వర్షిత, డీఈఓగా షరీకా, ఎంఈఓగా హర్షవర్ధన్ వ్యవహరించారు. న్యాయనిర్ణేతలుగా గౌస్, బాబు, ప్రవీణ్ వ్యవహరించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ యాత్రకి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త



బైక్ ర్యాలీ ఫిబ్రవరి 12న మధురైలో మొదలైన ఈ యాత్ర తమిళనాడు ఆంధ్రప్రదేశ్ మీదుగా బుధవారం తెలంగాణలో చేరుకొని 45 రోజుల పాటు 21000 కిలోమీటర్లు ఈ బైక్ ర్యాలీ మిషన్ మోడీ 2024,ఆబ్‌కి బార్ విశ్వగురు సర్కార్ దేశక వికాస్ మోడీ జీ కేసాస్,ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో మధురై నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగుతుంది.దీనిలో భాగంగా బుధవారం నర్సంపేటకు చేరుకున్న బైక్ ర్యాలీకి ఘన స్వాగతం పలికిన భారతీయ జనతా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో బిజెపి యువ మోర్చా కుటుంబ సభ్యులు అందరూ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మన ఓటు మన దేశం, మీ ఓటు మీ భవిష్యత్తు కోసం,యువత ఓటు మహిళల ఓటు మోడీకి ఓటు వేయండి.ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.మన లక్ష్యం మిషన్ మోడీ 2024 మన సంకల్పం.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి స్వరూప, మహిళా నాయకురాలు శైలవాహిని, మామిడి హైమావతి, ఆడెపు సంధ్యారాణి, పుట్ట కవిత, పంజాల రాము, రమేష్ పాండే, యువమోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, కుల హేమంత్, శివమణి, చేను నరేష్, కార్తీక్ రాజ్, ప్రత్యక్ష సింగ్, శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమేడారం చేరుకున్న సారక్క

**-వనదేవతలకు పట్టువస్త్రాలు సమర్పించిన జాతర చైర్మన్**

**-నేడు గద్దెలకు సమ్మక్క రాక**

**-మొక్కులు, భక్తులు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని



నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారుటేకుల మేడారం జాతరకు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారం జాతరకు బుదవారం అంగరంగ వైభవంగా సాంప్రదాయ నృత్యాలు సన్నాయి మేళాలతో వనం నుండి జనంలోకి సారక్క చేరుకుంది. ముందుగా గాంధీనగర్ గ్రామంలోని మద్దిమేడారం జాతర పూజారి దురిశెట్టి సమ్మయ్య సమ్మక్క దంపతుల ఇంటి నుండి సారక్క కుంకుమ భరిణి రూపంలో నాగరాజుపల్లి మీదుగా డప్పు చప్పుల్లు శవసత్తుల పూనకాలతో భక్తుల కోలాహలం మధ్య మద్దిమేడారం గద్దెకు చేరుకుంది. సారక్కతో పాటు పగిడిద్ద రాజు, నాగులమ్మ వనదేవతలు గోవిందరాజు నాగులమ్మలు చేరుకున్నారు. వరాల కుండలు, ఒడిబియ్యాన్ని సాంప్రదాయ బద్దంగా జాతర ప్రాంగణానికి పూజారులు తీసుకొచ్చారు. దీంతో జాతర గట్టం మరింత జన సందోహంతో కనిపించింది.



వనదేవతలకు పట్టువస్త్రాల సమర్పణ....

జాతీయ గిరిజన జాతర తెలంగాణ ఆరాధ్య జాతర అయినటువంటి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర మంగళవారం నుండి ప్రారంభం కాగా మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరలో జాతర చైర్మన్ దంపతులు గాదె జనార్ధన్‌రెడ్డి, సుజాతలు వనదేవతలైన సమ్మక్క సారలక్కలకు సాంప్రదాయ బద్దమైన పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులు మొక్కుబడులను సమర్పించుకున్నారు. టేకుల మేడారంలో సైతం సాంప్రదాయ పట్టువస్త్రాలను జాతర నిర్వాహకులు అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం సాంప్రదాయ బద్దంగా సమీప అడవి నుండి పుట్టమన్ను తీసుకొచ్చి అమ్మవార్ల గద్దెల ముందు పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్దిమేడారం జాతరలోని భక్తుల తాకిడి పెరగడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్ కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు.

**-అమ్మవార్లను దర్శించుకున్న అధికారులు....**

మద్దిమేడారం సమ్మక్క సారలక్క జాతరలోని వన దేవతలను తహసీల్దార్ రాజేష్, గ్రామీణ సీఐ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ స్థానిక ఎస్ఐ నైనాల నగేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. మద్దిమేడారం, టేకులమేడారం జాతర ప్రాంగణంలో పోలీసు, రెవిన్యూ శిబిరాలతో పాటు వైద్య శిబిరాన్ని సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి బిక్షమాచారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు సమ్మక్క రాక....**

నేడు మద్దిమేడారంతో పాటు టేకుల మేడారం గద్దెలకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క ఆగమనం ఉంటుందని జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క, నాగరాజు, హరికృష్ణతో పాటు టేకుల మేడారం



జాతర నిర్వాహకులు పేర్కొన్నారు. సమ్మక్క తల్లి రాకతో భక్తుల మొక్కుల సమర్పణ అమ్మవార్ల దర్శణాలు కొనసాగుతాయని వారు తెలిపారు. మద్దిమేడారం జాతరకు సంబందించిన పలు అభివృద్ది పనులకు ప్రభుత్వం ఇటీవలే నిధులను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జాతర ప్రధాన రహదారిని మరమ్మత్తులు చేయడంతో పాటు జాతర నుంచి వెళ్లేందుకు దారి మళ్లించే కార్యక్రమాన్ని జాతర కమిటి ఏర్పాటు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు కలగకుండా ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. పోలీస్‌శాఖ దేవాలయ ప్రాంగణంలోని సీసీకెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డేగ కన్నులా వీక్షిస్తున్నారు. ఈ రెండు జాతరలకు ఉమ్మడి జిల్లా కాక ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించు కుంటారని జాతర పూజారులు పేర్కొన్నారు.

# నర్సంపేట వార్త

## అక్షర ద స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

*నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*



బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్ స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఎ.వనజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి ఆంగ్ల భాషలో పడి మాతృ భాషను మరువకూడదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను, మాతృ భాషలో గొప్పతనాన్ని విద్యార్థులు పాటలు పడి వినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, సిఎవో సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే

*నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*



నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట గ్రామ బూతు అధ్యక్షులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా తండా వెంకన్న కుటుంబాన్ని పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కొత్త శ్రీనివాస్, ధూపటి ఆనంద్, తండా దిలీప్, భూసాని సుదర్శన్, బత్తిని రవీందర్, రాజుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

*నల్లబెల్లి, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*



మాతృభాషా దినోత్సవం విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాలనీలో విద్యార్థులు పలకపై తెలుగు అక్షరాలను రాసి అక్షరాలకు పూజలు నిర్వహించి మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు మాట్లాడుతూ అన్ని భాషల్లో అందరికీ ప్రావీణ్యం ఉండడంతోపాటు మాతృభాషా పై మరచిపోనంత మక్కువ ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్య నేర్పిన గురువులు తమకు నేర్పించారని గుర్తు చేశారు. అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారితో పాటు మండల ప్రజలకు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల, సహస్ర, అన్విక, కర్ణిక, సాన్విక, నిహాన్, హిమాన్స్, మివాన్, హర్షిత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన తక్కలపల్లి

*నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*



నర్సంపేటకు నూతనంగా బదిలీపై వచ్చిన ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ రమణ మూర్తిలను బుదవారం కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, దండెం రతన్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాల్వతో సత్కరించారు.

## నర్సంపేట సొసైటి చైర్మన్‌పై అవిశ్వాసం

*నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*

నర్సంపేట సహకార సంఘం చైర్మన్ మురాల మోహన్‌రెడ్డిపై తోటి సభ్యులు బుధవారం అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని జిల్లా సహకార సంఘ అధికారికి ఇచ్చారు. చైర్మన్ మోహన్‌రెడ్డి సంఘం అభివృద్ది పనులకు సహకరించడం లేదని రైతులకు సకాలంలో రుణాలు అందించడంలో సహకరించకపోవడం వల్ల 9మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణాన్ని అందించారు. అవిశ్వాస తీర్మాణం ఇచ్చిన వారిలో సంఘం వైస్ చైర్మన్ మేర్గు శ్రీనివాస్, సభ్యులు బొబ్బల రమణారెడ్డి, పాలాయి రాము, గుజ్జల మాధవరెడ్డి, దామెర రవీందర్, కోమాండ్ల రాజిరెడ్డి, దరుగుల తిరుపతి, బైరి జనార్ధన్‌రెడ్డి, బానోతు లక్ష్మణ్‌లు ఉన్నారు.

## ఎన్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో సిద్దార్థ విద్యార్థుల హవా

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*



ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఎన్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్దార్థ విద్యార్థులు పి.శశాంక్ 7వ తరగతిలో మ్యాథ్స్ సబ్జెక్టులో రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు, ఎన్.అక్షయ, 8వ తరగతి మ్యాథ్స్ జిల్లా స్థాయి 2వ ర్యాంకు, ఎ.అనీష్, 8వ తరగతి సైన్స్‌లో జిల్లా స్థాయి 2వ ర్యాంక్, కన్సోలేషన్ బహుమతుల్లో ఎన్.రామ్‌చరణ్(10వ), ఎం.తరుణ్(9వ), పి.వైశాలి(7వ), జీ.హర్షవర్ధన్(5వ), ఆర్.కిషోర్(4వ), క్లాసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదిన రవీంద్రభారతిలో జరిగిన అవార్డు కార్యక్రమంలో లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్‌నారాయణ, నిట్ డైరెక్టర్ సుభిధ బిద్యార్, ఐటీ కమీషనర్ జీవన్‌లాల్ సమక్షంలో అవార్డులు అందజేశారు. ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను సిద్దార్థ విద్యాసంస్థల అధినేత కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్నాకర్‌రెడ్డి, ఎస్ఆర్ఎఫ్ కోఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఏసిపిని మర్యాపూర్వకంగా కలిసిన నాడం శాంతికుమార్

*నర్సంపేట, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త*

నర్సంపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వి.కిరణ్ కుమార్, ఏసిపిని రాష్ట్ర ఖనిజాపతి సంస్థ మాజీ డైరెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా ఎంసీ మెంబర్ నాడం శాంతి కుమార్, రాష్ట్ర ఖనిజాభివృద్ది సంస్థ మాజీ డైరెక్టర్, గుండం శ్రీనివాస్, మోతే రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# తల్లుల దీవెనలతో సల్లంగా ఉండాలి

**మొగుళ్ళపల్లి,పిబ్రవరి21,ప్రభాతవార్త :**

సమ్మక్క సారక్క తల్లుల దీవేనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మొగుళ్ళపల్లి..ముల్కలపల్లి గ్రామాల మద్య జరిగే సమ్మక్క సారక్క జాతరను బుదవారం ఎమ్మెల్యే ప్రారంభించి మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తరుపున పూర్తిస్దాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తేలిపారు.అదికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆపిసర్ సునిత, తహసీల్దార్ సునిత,ఎంపిడివో జయశ్రీ,వైద్యాదికారి డా.నాగరాణి,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఆకుతోట కుమార స్వామి,బుర్ర సదయ్య,ఎర్రబెల్లి పున్నం చందర్



రావు,గుండారాపు తిరుపతి,క్యాతరాజ్ రమేష్,తక్కళ్ళపల్లి రాజు,మహ్మద్ రఫీ,నడిగోటి రాము,వెన్నం శ్రీనివాస్, నాయకులు జాతర కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

**మాజీ స్పీకర్ మొక్కులు....**

మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సమ్మక్క..సారలమ్మలకు మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ..తెలంగాణ సంస్కతికీ,సంప్రదాయానికి మారుపేరైన సమ్మక్క సారలమ్మలకు మొక్కులు సమర్పించడం ఆనందగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటి అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య,నాయకులు యార సంజీవ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు జాతర కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## చట్టసభల్లో వాటాకై బీసీ మహాపాదయాత్రను విజయవంతం చేయండి

**-ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



సకల సామాజిక రంగాలలో మేము ఎంతమందిమో మాకు అంత వాట కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా చట్టసభల్లో బీసీ వాట సాధన కోసం మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్‌పల్లి నుండి మార్చి ఒకటి నుడి జరుగు బీసీ మహాపాదయాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో సమాన వాటతో మాత్రమే సాధ్యమవుతుందని, ఆ వాటా కోసం పోరాటాలకు పుట్టినిట్లు, వీరులను కన్న తెలంగాణ గడ్డ నుండి ప్రారంభమై బహుజన వీరుల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ సాగే ఈ యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగించి అంతిమంగా చట్టసభల్లో వాటా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ వెలుగు వనితక్క మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న బీసీలకు పాలనలో వాటా మాత్రం దక్కడం లేదని, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయని ఆదిపత్య కులాలు అధికారం హస్తగతం చేసుకున్నారని నిత్యం శ్రమలో పాల్గొనే బీసీలకు మాత్రం ఎలాంటి రిజర్వేషన్లు లేక అధోగతి పాలవుతున్నారని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం బీసీ వీరులైన పండగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నలను స్పూర్తిగా తీసుకొని చేస్తున్న బీసీ మహాపాదయాత్రలో మహిళలు, యువత ఉద్యమకారులు, ప్రజా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రైటర్స్ వింగ్ నాయకులు డా.చిత్తం ప్రవీణ్‌కుమార్, ఓబీసీ జాక్ రాష్ట్ర నాయకులు ఏటిగడ్డ అరుణక్క, చాపర్తి కుమార్, గాడ్దే పద్మజా దేవి, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, న్యాయవాది కూనూరు రంజిత్‌గౌడ్, వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, న్యాయవాది రాచకొండ ప్రవీణ్‌కుమార్ సిద్దిరాజుయాదవ్, గోదుమల కుమారస్వామి, కూరాకుల భారతి, చంటి ముదిరాజ్, సూర స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :**

మణుగూరు మండలం తోగ్గూడెం మినీ మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తనుగుల శ్రీను, కిరణ్, సురేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

**-బిజెపికి సంపూర్ణ మద్దతు ఇవ్వండి-మరోసారి మోడీని గెలిపించండి**

**-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న కాకతీయ భద్రాద్రి విజయ సంకల్ప బస్ యాత్ర భద్రాచలం దగ్గర నుంచి మొదలు కానున్నదని యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ విష్ణుప్రియ గార్డెన్స్ వద్ద గల బిజెపి బస్ యాత్ర యొక్క సన్నాహక సమావేశం యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రజలందరు బిజెపికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఈ యొకక యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి ఒక్కరు ముందుండి యాత్రను నడిపించాలని తెలియజేశారు.యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క విజయసంకల్పయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలోని గార్ల మండలంలో ఫిబ్రవరి 27వ తేదీన ప్రవేశిస్తుంది అని అక్కడ నుండి మరిపెడలో పబ్లిక్ మీటింగ్ ఉంటుందని ఆ రోజు రాత్రి మరిపెడలో బస్ ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 28వ తేదిన మరిపేడ నుండి నర్సింహులపేట, నెల్లికుదురు మీదుగా మహబూబాబాద్ చేరుకొని అక్కడ పబ్లిక్‌మీటింగ్ ఉంటుందని అనంతరం మహబూబాబాద్ నుండి కేసముద్రం నుండి గూడూరులో రోడ్‌షో నిర్వహించి నర్సంపేటకు చేరుకుంటుందని, అక్కడ పబ్లిక్ మీటింగ్, భోజన విరామం ఉంటుందని, నర్సంపేట నుండి నల్లబెల్లి, మల్లంపల్లి, ములుగు చేరుకుంటుందని, నల్లబెల్లి, మల్లంపల్లి రోడ్డుషో, ములుగు పబ్లిక్ మీటింగ్ చేసుకొని రామప్ప దేవాలయంలో దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అనంతరం అక్కడి నుండి వయా ములుగు ఘనపూర్ నుండి భూపల్లికి చేరుకుంటుందని భూపాలపల్లిలో పబ్లిక్ మీటింగ్ రాత్రి బస ఉంటుందని, ఫిబ్రవరి 29న ఉదయం బొగ్గు గనులు సందర్శించి అక్కడి కార్మికులతో మాట్లాడుతారని అక్కడి నుండి రేగొండ రోడ్‌షో నిర్వహించి పరకాల చేరుకొని అమరధామంలో అమరవీరులకు నివాళ్లు అర్పించి పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతారని అక్కడి నుండి గుడేపహాడ్, ఊరుగొండ, అగ్రంపహాడ్, గీసుగొండ రోడ్డుషో నిర్వహించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేరుకుంటుందని అక్కడ పబ్లిక్ మీటింగ్ నిర్వహించి భద్రకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భోజనం విరామం ఉంటుందని అక్కడి నుండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించి, కడిపికొండ తరాలపల్లి నుండి ఐనవోలు చేరుకొని అక్కడ దర్శనం రోడ్‌షో ఉంటుందని అనంతరం పున్నేల్ క్రాస్‌రోడ్ నుండి వర్దన్నపేటలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించి రాత్రిబస ఉంటుందని, మార్చి 1వ తేది ఉదయం రాయపర్తి మీదుగా తొర్రూరు చేరుకొని తొర్రూరులో రోడ్‌షో నిర్వహించి పెద్ద వంగర, కొడకండ్ల మీదుగా పాలకుర్తి చేరుకొని అక్కడి సోమేశ్వరాలయంలో దర్శనం, పబ్లిక్ మీగింగ్ ఉంటుందని అక్కడి నుండి స్టేషన్ ఘన్‌పూర్‌లో పబ్లిక్ మీటింగ్-రఘునాథపల్లిలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించి చేర్యాల నుండి కొమురవెల్లిలో దర్శనం చేసుకొని బచ్చన్నపేట మీదుగా జనగామ చేరుకొని అక్కడ ముగింపు సభ ఉంటుందని శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. ఈ యొక్క యాత్రలో రైతాంగ సంఘాలను, ఆటో కార్మికుల సంఘాలను, డ్రాక్రా మహిళల సంఘాలను, యువజన సంఘాలను, నిరుద్యోగులను బొగ్గుగని కార్మికులు కలుసుకొని వారి యొక్క సమస్యలను తెలుసుకుంటారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి డా.విజయ, రామారావు, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ డా.టి రాజేశ్వరరావు, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్‌గౌడ్, బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మరెడ్డి, గంట రవికుమార్, నిషిధర్‌రెడ్డి, బలరాం, దశ్మంత్‌రెడ్డి, వై.వెంకటరమణరావు, యాత్ర సహప్రముకులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బన్న ప్రభాకర్, ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డా.కాళీప్రసాద్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్, టి.కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల ఇంచార్జిలు నియోజకవర్గ కన్వీనర్లు ప్రభారీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అన్నదానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :**

మణుగూరు మండలం తోగ్గూడెం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకుని భక్తులకు మణుగూరు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆద్వర్యంలో బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి, సీఐ ఎస్ సతీష్‌కుమార్‌లు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. ఈనెల 23 వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు రాపర్తి యాదగిరి మృతి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రాపర్తి యాదగిరి (95) మృతిచెందడం బాధాకరం అని స్వతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్ అన్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహబూబాబాద్ పాత తాలూకాలో నిజాం నవాబ్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్లు పెట్టిన దాడులను ప్రతిఘటించి గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి తన తోటి యువకులను కలుపుకొని అనేక పోరాటాల్లో



పాల్గొని అగ్రభాగానా నిలిచారన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆల్‌ఇండియా స్థాయిలో అఖిలభాతర స్వాతంత్ర్య సమరయోధుల, వారసుల సంఘం జాతీయ కార్యక్రమాల్లో మహబూబాబాద్ జిల్లా నుండి ప్రతినిధిగా పాల్గొన్నారన్నారు. గతంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సందర్భంగా రాపర్తి యాదగిరి పోరాట పటిమను గుర్తించి ఇటీవల 2016లో భారతదేశ 74వ వార్షికోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో రాష్ట్రపతి అవార్డు ప్రకటించగా సింగు రమేష్‌తో కలసి వెళ్లగా నాటి రాష్ట్రపతి ప్రణమ్‌ముఖర్జి అవార్డును అందజేశారు. రాపర్తి యాదగిరి మృతి పట్ల తెలంగాణ స్వతంత్ర్య సమరయోధుల సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రాం నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల లింగారెడ్డి, సమరయోధుల సంఘం జిల్లా లీగల్ అడ్వైజర్ బి.రవీంద్రగుప్తా, సంఘం నాయకులు ముత్తిలింగం, సింగు శ్రీనివాస్ తదితరులతో కలసి సంతాపాన్ని ప్రకటించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి21,ప్రభాతవార్త



బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 24,25తేదీలలో జరుగనున్న నేపథ్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ బాధ్యులు నిత్యం పర్యవేక్షిస్తూ ఏలాంటి అసాంఘిక సంఘటనలు జరుకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ఘనపురపు అంజయ్య, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, మంగళంపల్లి కన్న, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, పోతురాజు రాజు, అనుమాల వెంకటేశ్వర్లు, బోనగిరి గంగాధర్, దాసరి రావిష్, మార్నేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుదనపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

కురవి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త



మండలంలోని ఎంపియుపిఎస్ సుదనపల్లి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ మనమందరం మాతృభాషాలోనే మాట్లాడుతూ భాషను కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాషను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, ఎండి.అంజద్‌పాషా, బి.విజయ్, అస్మత్‌పాషా, సంధ్యారాణి, సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామంలో తూము పుల్లయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి  ఆయన దశ దిన కార్యక్రమంలో పాల్గొన్ని చిత్రపటానికి పూలమాల వేసి పరామర్శించారు. ఆయన వెంట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ నెక్కొండ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్, ఎన్ఎస్‌యూఐ బండి శివ, బోడ శ్రీకాంత్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెష్ అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, రెడ్లవాడ ఎంపిటిసి మాలోతు రవి, అప్పల్‌రావుపేట మాజీ ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్, చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ బత్తిన రాజేందర్, నర్సంపేట క్లస్టర్ ఇంచార్జి విజేందర్‌రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి యాదగిరి, రమేష్, శ్రీకాంత్, వడ్డె యాకాంబ్రం, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు భూక్య ప్రవీణ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని కస్నాతండా గ్రామపంచాయతీలో బానోతు బాషా కూతురు పెళ్లి కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై.లక్ష్మణ్, కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ నెక్కొండ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్, ఎన్ఎస్‌యూఐ బండి శివ, బోడ శ్రీకాంత్, నెకొనంకడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, రెడ్లవాడ ఎంపిటిసి మాలోతు రవి, అప్పల్‌రావుపేట మాజీ ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్, చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ బత్తిని రాజేందర్, నర్సంపేట క్లస్టర్ ఇంచార్జి విజేందర్‌రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి యాదగిరి రమేష్, శ్రీకాంత్, వడ్డె యాకాంబరం, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు భూక్య ప్రవీణ్‌రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతరలో భద్రత కట్టుదిట్టం ఏసీపీ కిరణ్‌కుమార్

నల్లబెల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని నాగరాజుపల్లె శివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారం జాతరలోని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆయన బుధవారం పరిశీలించి కిందిస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా ఇటీవల జాతర చుట్టు ఏర్పాటు చేసిన నిగా కెమెరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ జాతరల కోసం 26 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతర విజయవంతం అయ్యేందకు భక్తులు పోలీస్‌శాఖతో పాటు అన్ని శాఖలకు సహకరించాలని ఆయన కోరారు. వీరి వెంట గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్ ఉన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీమీట్‌లో అంజయ్యకు వెండి పథకం

-డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అంజయ్య

మహబూబాబాద్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త




ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీమీట్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ చార్మినార్ ట్రోఫిని కైవసం చేసుకుందని రాష్ట్ర డిజిపి రవిగుప్తా అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ జట్టులో మహబూబాబాద్ జిల్లాకు చెందిన బాంబ్‌స్క్వాడ్ విభాగంలో వెళ్లి వెండి పథకాన్ని కైవసం చేసుకోవడంలో కోచ్‌గా వ్యవహరించిన అంజయ్యకు రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా వెండి పథకాన్ని బుధవారం హైద్రాబాద్‌లో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఎస్పి, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు చదువే బ్రహ్మాస్త్రం

మరిపెడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త




విద్యార్థులు చదువునే ఆయుధంగా మలుచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు అతిసమీపంలో ఉన్నందున విద్యార్థులు పరీక్షలపై భయాన్ని వీడి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివిని అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు కల్పించిన సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం, అద్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ



నెల్లికుదురు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నా రు.బు ధవారం మండల కేంద్రం లోని తహశీల్దార్ కారా ్యలయం ఆవరణలో మం డలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్దిదారులకు సంబంధించిన క ళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చ ఎమ్మెల్యే చేతుల మీదుగా అంద చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ....గత ప్రభుత్వంలో కళ్యా ణలక ్ష్మి,షా దీముభారక్ చెక్కులకోసం సంతక ాలకోసం పోయిన వ్యక్తులను పార్టీ లో చేరితేనే కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ మంజూరౌతుందని ఒత్తిడి తెచ్చి కండువాలు కప్పి చరిత్ర ఉందని,కానీ మా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ధర ఖాస్తులు రాగానే మంజూరికి సిఫారస్ చేయడం జరుగుతుందన్నారు.త్వరలో కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మెనిపెస్టో ఇచ్చిన హామీ మేరకు రూ.1లక్ష116లతోపాటు తులం బంగారం కూడ ఇవ్వబోతున్నామన్నారు.ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌ కర్యం,రూ.5వందలకు వం టగ్యాస్,2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌లు అమలౌతున్నాయని,దీనికితోడు మహిళలకు ప్రతినెల రూ.25వందలను ఇవ్వబో తున్నామన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం మాట ఇస్తే అమలుచేసి తీరు తుందన్నారు.నేడు ఈ వేదిక ద్వార 52మంది లబ్దిదారులకు రూ .56లక్షల 6వేల 32లను చెక్కుల ద్వార అందచేస్తున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోడిచింతల రాజు,నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మండల కోఅప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,పిఏసిఎస్ డైరెక్టర్ దండంపెల్లి యాకమ్మసైదులులతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కాంగ్రేస్ ప్రభుత్వం పెద్దపీఠ

### ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

నెల్లికుదురు,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



తండాలు,పల్లెలు,పట్టణాల అభివృద్దికి కాంగ్రేస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు.బుధవారం మండలంలోని వావిలాల,రావిరాల గ్రామాల్లో ఈజిఎస్ నిధుల నుండి రూ.5లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యపాల్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,గోగుల మల్లయ్య,జిలుకర యాలాద్రీ,ఎల్లారెడ్డి,రాస వెంక ట్‌రెడ్డి, రవి,సత్యన ారాయణ,కొప్పు శ్రీను,పులి వెంకన్న,సలుగు హన్మంతు,మద్ది రాజేష్,వెన్నం క్రాంతి,వరిపెల్లి ఉప్పయ్య,నెలకుర్తి వెంకటరెడ్డి,అయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,పిఆర్ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

చిన్నగూడూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చిన్నగూడూరు మండల ఎస్సై ఝాన్సీ అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం, ఉగ్గంపల్లి గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేశారు. అదేవిధంగా ఉగ్గంపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన 20టిప్పుల ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ దాడుల్లో ఆర్.ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది నరేష్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐ విజయ్ కుమార్‌ను సత్కరించిన డిజిపి

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు చెందిన విజయను తెలంగాణ రాష్ట్ర పోలీసు డిజిపి రవిగుప్తా ఘనంగా సత్కరించారు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించిన ఆలిండియా పోలీసు డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించిన పోలీసు అధికారులను హైదరాబాద్‌లోని డిజిపి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను డిజిపి ఘనంగా సత్కరించారు.

## అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్స వంను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన,ఉపన్యాస,పాటలు,తెలుగు పద్యాలు, భాషాం శాలపై క ్విజ్ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల ఎచ్ఎం బి బాగ్యం తెలిపారు.అనంతరం ఆమే మాట్లాడుతూ....తల్లిపాలలాగ స్వచ్ఛమైనది తెలుగుబ ాష అని,తెలుగు భాషలో ప్ర తి ఒక్కరు సంభాషించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాద్యాయులు సంగీత,వెంకమ్మ,స్వప్న,వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య,ఉపాద్యాయులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మహిళపై దాడి కేసులో ఇద్దరికి రిమాండ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని ఆమీర్య తండాకు చెందిన భూక్య కౌంసల్యపై భూక్య రమేష్,భూక్య మహేష్ కర్రతో దాడిచేయగా,కౌంసల్య స్థానిక పోలీస్‌స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేయడంతోపాటు దాడికి పాల్పడ్డట్లుగా గుర్తించిన భూక్య రమేష్,భూక్య మహేష్‌లను అరెస్టు చేసి తొర్రూరు కోర్టులో హాజరుపర్చగా నిందితుల ఇద్దరికి 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించి సబ్‌జైల్ మహబాద్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. .

# తొర్రూరు వార్త

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కేసముద్రం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



రాష్ట ్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసే దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదనా న్నరు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, దస్రునాయక్, మాజీ జెడ్పీటీసి బండారు వెంకన్న, అంబటి మహేందర్‌రెడ్డి, కూరెల్లి సతీష్, ఎంపిటిసి బాలునాయక్, బానోతు వెంకన్న, చిట్ల సంపత్, సుమన్, నవాజ్, అయూబ్‌ఖాన్, కమాల్, శ్రీనివాస్, రాంబాబు, ఏలేందర్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, కొమురయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో మాతృభాషా దినోత్సవం



కేసముద్రం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కేసముద్రం స్టేషన్ జెడీ ్ప హైస్కూల్‌లో బుధవారం మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, పాటలు, తెలుగు పద్యాలు, సామెతలు, తెలుగు భాషాంశాల మీద క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం బి రాజు మాట్లాడుతూ పరభాష మీద వ్యామోహం ఉన్నప్పటికీ కన్న తల్లి లాంటి మాతృభాషను విస్మరించవద్దన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు సురేష్, లక్ష్మికుమారి, సత్యనారాయణలతో పాటు మిగతా ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్‌మోహన్, సదయ్య, చందర్, భద్రాసింగ్, శ్రీవిద్య, జుబేరలీ, రమ పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డుకాదు

కేసముద్రం రూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త

చదువుకు పేదరికం అడ్డుకాదని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో చదువుకున్న వారికే గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోనోడల్ హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, దామరకొండ ప్రవీణ్‌కుమార్, సామల నర్సయ్య, చిలువేరు సాయిగౌడ్, ఎర్రంశెట్టి అశోక్, ఓరుగంటి వెంకన్న, ఉపాధ్యాయ బృందం శాంతికిరణ్, మస్లియోద్దిన్, కిరణ్‌రెడ్డి, నబి, రామకృష్ణ, కవిత, ఆశా కార్యకర్త పద్మ, ఎదునూరి మహేందర్, కళాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు గూడూరు నుండి ఆర్టీసి సేవలు

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యం ధృష్ట్యా మహబూబాబాద్ ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో గూడూరు నుండి తమ సేవలందిస్తున్నారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాయింట్ ద్వారా మేడారంకు బస్సులు పంపిస్తున్నారు. ప్రతి రెండేళ్లకొకసారి జరిగే మేడారం మహాజాతరకు గూడూరు ప్రాంత భక్తులు తరలి వెళ్లేందుకు గత కొన్ని సంవత్సరాలుగా గూడూరు ఆర్టీసి పాయింట్ ఏర్పాటు చేసి బస్సులు పంపిస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి కూడా మేడారం పాయింట్ ఏర్పాటు చేయగా మంగళ, బుధవారాల్లో 20 బస్సుల వరకు గూడూరు నుండి భక్తులు తరలివెళ్లారు. పాయింట్ ఇంచార్జీల్లో ఒకరైన కండక్టర్ ఎస్కె అంజద్‌పాషా మాట్లాడుతూ డిపోమేనేజర్ శివప్రసాద్ నేతృత్వంలో గూడూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పాయింట్ నుండి ప్రత్యేక బస్సుల్లో మేడారం భక్తులను తరలిస్తున్నట్లు తెలిపారు. పాయింట్ ప్రారంభించిన మంగళవారం రోజు 12 బస్సుల్లో భక్తులను తరలించగా బుధవారం మధ్యాహ్నం వరకు 9 బస్సుల్లో భక్తులు తరలివెళ్లినట్లు తెలిపారు. జాతరకు వెళ్లే మగవారికి పెద్దలకు రూ. 290, పిల్లలకు రూ.170లు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఒరిజినల్ ఐడి ప్రూఫ్ చూపిన మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తునట్లు తెలిపారు.




జాతర ముగిసే వరకు పగలు, రాత్రి ఈ పాయింట్ నుండి తమ సేవలు అందించనున్నట్లు తెలిపారు. శిబిరంలో కండక్టర్లు భూక్య రమేష్, ఈశ్వర్, డ్రైవర్లు శ్రీనివాసులు, రమేష్ ఉన్నారు. ఇదిలా ఉండగా మేడారం వెళ్లే భక్తులకు మంచినీటి సౌకర్యం ధృష్ట్యా స్థానిక కెకె వాటర్‌ప్లాంటు యజమాని కోరె కుమారస్వామి ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ను ఉచితంగా అందజేస్తునా ్నరు.

# జాతర వలంటీర్లకు యువ ఫౌండేషన్ టీ షర్టులు

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతరలో వలంటీర్లుగా వ్యవహరిస్తున్న వారికి మట్టెవాడకు చెందిన యువ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో టీ షర్టులు పంపిణి చేసారు. ఈమేరుకు బుధవారం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50 మంది వలంటీర్లకు ఈ టీ షర్టులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూతి భద్రి మాట్లాడుతూ జాతరకు తరలివచ్చే భక్తులు మన జాతర-మన శుభ్రత, మన అడవి-మన భాధ్యత అనే విధానంతో వ్యవహరిస్తూ తల్లుల దీవెనలు పొందాలని కోరారు. ప్లాస్టిక్ రహిత జాతరగా ఉంచేందుకు అందరు భాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గట్టి



శ్రీనివాస్, జాతర ప్రధాన పూజారి దారం సిద్దు, వాసం రమేష్, దారం నరేష్, పోతయ్య, పూజారులు పాల్గొన్నారు.




# నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను ఈనెల 22న పంపిణి చేయనున్నట్లు తహసిల్దార్ శ్వేత తెలిపారు. ఈమేరకు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆరోజు ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొని లబ్దిదారులకు చెక్కులు అందజేస్తారని తెలిపారు.

# డిఎస్పిని కలసిన కిషన్‌నాయక్

*మహబూబాబాద్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త*



మహబూబాబాద్ డిఎస్పిగా ఇటీవల మహబూబాబాద్‌కు వచ్చిన తిరుపతిరావును బుధవారం తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకుడు గుగులోతు కిషన్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ పుస్తకాలను అందజేశారు. ఆయన వెంట దుడ్డెల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# అటు చింతలగట్టు...ఇటు గబ్బిలాలమడుగు

## గూడూరు మండలంలో జాతర జోరు షురూ
## గద్దెలపై కొలువుదీరిన సారాలమ్మ తల్లి
## నేడు గద్దెలకు చేరనున్న సమ్మక్క తల్లి
## వనదేవతలను దర్శించుకోనున్న ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో కూడా సమ్మక్క, సారాలమ్మ జాతరల జోరు ప్రారంభమైంది. మేడారం జాతరకు అనుబంధంగా ప్రతి సారి నిర్వహించే ఇక్కడి జాతరల ప్రాంగణాలు కూడా సిద్ధమై భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. మండలంలోని మచ్చర్ల అటవీ ప్రాంతంలోని వట్టెవాగు చింతలగట్టు, ఏపూరు ప్రాంతంలోని పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాల్లో భక్తుల కోలాహలం మొదలైంది. తుడుం మోతలు, శివసత్తుల పూనకాల కేకలు, వడ్డెల నృత్యాల గజ్జెల చప్పుళ్లు మారుమోగుతున్నాయి. తొలిరోజు మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన పెనక వంశీయులు వెంకన్న ఇంటి నుండి చింతలగట్టు జాతరకు కాలినడకన సారాలమ్మ తల్లిని ఘనంగా తరలించగా మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో అర్రెం వంశీయులు వీరస్వామి ఇంటి నుండి సారాలమ్మ తల్లిని గబ్బిలాలమడుగుకు తరలించారు. అదే విధంగా జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, మచ్చర్ల శివారు కొముంభీంనగర్ నుండి గోవిందరాజులు, గోపాలపురం నుండి నాగులమ్మ, గరిమెళ్ల నుండి జంపన్న దేవతలను చింతలగట్టు జాతరలోని గద్దెలపైకి తరలించారు. అదేవిధంగా గబ్బిలాలమడుగు జాతరకు మండలంలోని మచ్చర్ల గ్రామం నుండి పగిడిద్దరాజు, దామరవంచ నుండి నాగులమ్మ, బ్రాహ్మణపల్లి నుండి గోవిందరాజులు, పాకాలవాగు సమీపం నుండి జంపన్న దేవతలను పూజారుల ఆధ్వర్యంలో గద్దెలకు తరలించారు. ఈ రెండు జాతర ప్రాంగణాలకు సారాలమ్మతల్లితో సహా పలువురు వనదేవతలు గద్దెలకు చేరడంతో జాతరకు తరలివచ్చిన భక్తులు దేవతలను దర్శించుకొని మురిసిపోయారు. సారాలమ్మ తల్లుల రాక కొంత ఆలస్యమైన వారి రాకకోసం భక్తులు భక్తి పారవశ్యంతో ఎదురు చూసారు. జాతర ప్రాంగణాల్లో వనదేవతలకు అక్కడి పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దెలపైకి చేర్చారు. సారాలమ్మ తల్లులను గద్దెలకు తరలించే ఘట్టం రెండు ప్రాంతాల్లో ఆధ్యంతం ఆనందోతా ్సహాల మధ్య కొనసాగింది.

నేడు గెద్దలకు చేరనున్న సమ్మక్క...

వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలకు ఈనెల 22న సమ్మక ్క తల్లి గద్దెలకు చేరుకోనుంది. భక్తులు ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురు చూసే ఈ పవిత్ర ఘట్టం మరి కొన్ని గంటల్లో ఆవిష్కృతం కానుంది. కుంకుమ భరిణెల రూపంలో సమ్మక్క తల్లిని గద్దెలకు తరలిస్తారు. మండలంలోని మట్టెవాడ సమీపంలోని సూర్యుని గుట్ట నుండి సమ్మక్క తల్లిని చింతలగట్టు వట్టెవాగు జాతరకు పూజారులు తరలించనున్నారు. అదేవిధంగా మండలంలోని మచ్చర్ల సమీపంలోని కుచ్చలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గబ్బిలాలమడుగు జాతరకు



తరలించనున్నారు. చింతలగట్టు జాతర వద్ద సమ్మక్క తల్లిని గద్దెకు చేర్చే ఘట్ట ం కనువిందు చేస్తుంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొని సమ్మక్కతల్లిని గద్దెకు చేర్చే ప్రక్రియకు ఊపును తెస్తారు. ఈ వేడుక సందర్భంగా జాతర సమీపంలోని జాతీయ రహదిరిపై వాహనాల రాకపోకలు రెండు గంటల పాటు స్థంభించిపోతాయి.



వనదేవతలను దర్శించుకోనున్న ఎమ్మెల్యే...

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 22న వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలను సందర్శించనున్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతర ప్రాంగణాలకు ఎమ్మెల్యే వెళ్లి వనదేవతలను దర్శించుకోనున్నారు. జాతర నిర్వాహకులు ముందుగానే ఎమ్మెల్యేను ఈ జాతరకు ఆహ్వానించిన క్రమంలో తల్లులను దర్శిం చుకోనున్నట్లు కాం గ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మండలంలో నిర్వహించే పలు కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలిపారు.



# విధులపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్**

మహబూబాబాద్,ఫిబ్రవరి21,(ప్రభాతవార్త)

రాబోయే పార్లమెంట్ ఎన్నికల విధులపై అధికారులు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల బాధ్యతలు అత్యంత కీలకమైనవని అన్నారు. పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు సెక్టోరల్ అధికారుల బాధ్యతలు ఉంటా యన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన ప్రొసిడింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ నిర్వహించే తీరును పరిశీలించాల న్నారు. సివిజిల్ యాప్‌కు అను సంధానంగా రూపొందించిన ఈఎస్ఎంఎస్ యాప్‌పై అవగాహన పొందాలన్నారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ టీం, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీం వీడియో, సర్వేలెన్స్ టీం



విధులను తెలియజేస్తూ ఎన్నికల విధులలో అప్రమత్తత అవసరం అన్నారు. మీడియా మానిటరింగ్ విధులను తెలియ జేస్తూ ఆపెండిక్స్ ఏ, బిలపై అవగాహన పొందాలని డిపి ఆర్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్.సి.సి నోడల్ అధికారి నర్సింహ, ఎన్నికల ఎక్స్పెండెచర్ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్నికల శిక్షణ అధికారులు రాములు, ప్రవీణ్, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనరణ్యంగా మారిన కీకారణ్యం

మొదటి పేజీ తరువాయి :

ప్రభాతవార్త(ప్రతినిధి-హన్మకొండ:

అయిన సమ్మక్క చిలకలగుట్టు నుండి గిరిజన ఆచార సాంప్రదాయాలతో మేడారం గద్దెపై కొలువు దీరనుంది. జంపన్న వాగులో లక్షలాదిగా భక్తులు పోటెత్తి స్నానా గట్టాల వద్ద జంపన్నవాగు జన సంద్రంగా మారింది. జాతరలో శివసత్తుల సూక్తులు నిలువెత్తు బంగారంతో భక్తులు లక్షలాదిగా తరలిరావడంతో ఎటు చూసిన జనమే జనంగా మారింది. ఇసుకవేస్తే రాలనంత జనం మేడారమంతా జనంతో నిండిపోయింది. కాగా గతం కంటే అధిక సంఖ్యలో భక్తులు వస్తారని సీఎం రేవంత్‌రెడ్డికి స్థానిక మంత్రులు సీతక్క, సురేఖ, ఇంచార్జి మంత్రి పొంగులేటి వివరించగా మెరుగైన సేవలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క జాతరలో గత కొన్ని రోజులుగా మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ములుగు కలెక్టర్‌తో పాటు, సీపీ, పోలీసులు భారీ బందోబస్తు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి 6వేల బస్సులను



భక్తుల ప్రయాణ సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసి సంస్థ ఆరువేల బస్సులను నడుపుతుంది. నేటి వరకు 3200 ట్రిప్పులతో ఆర్టీసి బస్సుల నుండి చేరవేసింది. కాగా సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు నిన్న జాతరకు అంకురార్పణ జరిగింది. నేడు సమ్మక్క రాకతో మేడారమంతా భక్తులతో వనమంతా పులకరించగా 23, 24 రెండు రోజులు కోటి 50లక్షలకు పైగా భక్తులు వీరవనితలైన సమ్మక్క- సారలక్కలను దర్శించుకోనున్నారు. ములుగు, భూపలపల్లి, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలోని ఆదివాసీ గిరిజనులు ఖాళీ నడకతో ఎడ్ల బండ్లలో ఆటోలు డీసీఎం, ట్రాలీలలో, ఆర్టీసి బస్సులలో లక్షలాదిగా భక్తులు మేడారానికి చేరుకుంటున్నారు. భక్తులు తమ నిలువెత్తు బంగారమైన బెల్లం బుట్టలను నెత్తిన పెట్టుకొని అమ్మవారి గద్దెలను సందర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారు. కోయలు, గిరిజనులు, పూజారులు జిల్లా యంత్రాంగమంతా అధికార లాంచనాలతో మంత్రి సీతక్క పర్యవేక్షణలో సకల సదుపాయాలను కల్పించడంతో గత ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన జాతర కంటే ఈ సంవత్సరం జాతరలో ప్రభుత్వం భక్తులకు మెరుగైన సేవలు అందిస్తుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు వీరవనితలైన వనదేవతలను దర్శించుకోవడానికి పోటెత్తుతున్నారు. కాలినడక ఎడ్లబండ్ల





నుండి ఎలిక్యాప్టర్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రభుత్వం భారీ ఏర్పాట్లను చేసింది.

**-కేంద్రం జాతీయ పండుగగా గుర్తించకపోవడం దురదృష్టకరం: మంత్రి సీతక్క.....**

ఆదివాసీ గిరిజన జాతరగా పేరున్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఇప్పుడు అన్ని వర్గాల ప్రజల జాతరకు విరాజిల్లుతుందని తెలంగాణ రాష్ట్రంలో నాగోబ జాతర, మేడారం సమ్మక్క సారలక్క జాతరలే అని పోరుషానికి ప్రతీక అయిన వీరవనితలు సమ్మక్క సారలక్క జాతరలను గత పది సంవత్సరాలలో జాతర ఐదు సార్లు జరిగినప్పటికి కేంద్ర ప్రభుత్వం జాతీయ జాతరగా గుర్తించకపోవడం దురదృష్టకరమని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మీడియా ప్రతినిధులతో అన్నారు. భారతదేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని మళ్లీ రాబోయే రెండేళ్లలో జరిగే మేడారం జాతరను సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తిస్తారని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

**-మహిళా పౌరుషానికి ప్రతీక సమ్మక్క- సారలక్కలు: మంత్రి కొండా సురేఖ......**

కాకతీయుల కాలంలో మేడారం పరిసర ప్రాంతాల ప్రజలపై కప్పం చెల్లించాలని కాకతీయ రాజులు జులుం చేయగా కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న భక్తులు కప్పం కట్టరని రాజులనే ఎదురించి సమ్మక్క సారలక్కలు వీరవనితలు అయ్యారని మహిళల పౌరుషానికి ప్రతీకా సమ్మక్క



సారలక్కలు నిలిచారని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కుంబమేళ మహాజాతరను భక్తులు భక్తి శ్రద్ధలతో తమ మొక్కులు తీర్చుకోవాలని మంత్రి కొండా సురేఖ భక్తులకు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి మేడారం జాతరపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని ఉన్నతాధికారులు పోలీస్ యంత్రాంగం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.

**-23న సీఎం రేవంత్, గవర్నర్ రాక.....**

తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున కోట్లాది భక్తుల పక్షాన మంత్రి సీతక్క తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని గవర్నర్ తమిళసైని మేడారం జాతరకు రావాలని ఆహ్వానించగా వీరవనితలైన సమ్మక్క-సారలమ్మల దర్శనానికి 23వ తేదిన సీఎం రేవంత్, రాష్ట్ర గవర్నర్ తమిళసై వస్తామని మాట ఇచ్చారని మంత్రి సీతక్క తెలిపారు. తప్పక సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ మేడారానికి వస్తారని సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.

### రాష్ట్ర జాతర సరే..

# ప్రభుత్వ సెలవులేవి..?

**మేడారం మహాజాతరకు అధికారికంగా సెలవులు ప్రకటించని ప్రభుత్వం**

**ప్రతి యేడా ఆప్షన్ హాలీడే..**

**ప్రభుత్వ సెలవులు ప్రకటించాలని భక్తుల డిమాండ్**

వరంగల్, (ప్రభాతవార్త :

రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. తెలంగాణ కుంభమేళగా పేరొందిన మేడారం మహాజాతర ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. కానీ, ఇంత పెద్ద జాతరకు ప్రభుత్వ సెలవు దినం ప్రకటించడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులు జాతరగా ప్రకటించిన ప్రభుత్వం సెలవుపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద పండుగా మేడారం జాతరను ప్రభుత్వం రెండేళ్లకోసారి వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ జాతరను నిర్వహిస్తోంది. కానీ, ఈ నాలుగు రోజులు ప్రభుత్వం సెలవులు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని భక్తులు అంటున్నారు. సుమారు రెండు కోట్ల మంది భక్తులు మేడారానికి వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఈనెల 21న సారలమ్మ, 22న సమ్మక్క దేవతలు గద్దెలకు చేరడంతో పాటు 23న మొక్కులు చెల్లించుకుంటారు. 24న అమ్మలు వనప్రవేశం చేస్తారు. ఈ నాలుగు రోజులు ఒక ములుగు జిల్లాలో మాత్రమే సెలవులు ప్రకటించారు. ఇందులో ఒక రోజు మాత్రమే సెలవు, మిగితా రోజులు ఆప్షన్ హాలీడే ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ కుంభమేళ మేడారం జాతర రోజుల్లో సెలవు దినాలుగా ప్రకటించాలని భక్తులు, ఆదివాసిలు డిమాండ్ చేస్తున్నారు.

# మేడారం అభివృద్ధికి 100 ఎకరాలు

మొదటి పేజీ తరువాయి :

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు మేడారంలో 100 ఎకరాలు స్థలం సేకరించనున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. రెండేళ్లకోసారి గిరిజన సాంప్రదాయ పద్ధతిలో జరిగే మేడారం మహాజాతర గద్దెల ప్రాంగణం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి వంద ఎకరాల భూమిని సేకరిస్తామని తెలిపారు. మేడారం శ్రీ సమ్మక్క సారలక్క 100 సంవత్సరాల యుద్ధ చరిత్ర గుర్తుండిపోయేలా శిలాశాసనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మేడారం శాశ్వత అభివృద్ధికి ఇప్పటి వరకు 50 ఎకరాల భూమిని సేకరించామని, ఇంకా 50 ఎకరాల కోసం రైతులతో మాట్లాడుతున్నట్లు ఆమె వివరించారు.

### యాసంగి లక్ష్యాలను

# వెంటనే పూర్తిచేయాలి

మొదటి పేజీ తరువాయి :

2022-23యాసంగి(రబీ) లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదే శించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో జిల్లాలోని రైస్‌మిల్లర్లు, సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి యాసంగి లక్ష్యంపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 యాసంగి సీజన్‌లో 1,43,351.360 మెట్రిక్ టన్నుల దిగుమతి అయ్యిందని, ఇప్పటివరకు అరవైశాతం బియ్యం ధాన్యం దిగుమతి అయ్యిందన్నారు. మిగిలిన 41,097మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఉద్దేశించి ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.రోజారాణి, సివిల్‌సప్లయ్ డీఎం ప్రసాద్, డీటీ.శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్డి వెంకన్న, పజ్జూరి జయహరి, పి.దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.



